


# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, ఆదివారం 23-10-2022 | VIJAYABHANU DAILY ⭑ VISAKHAPATNAM | సంపుటి : 46 సంచిక : 36 పేజీలు : 09 వెల : 1 రూపాయి

### 100 ఏళ్లకోసారి వచ్చే సమస్య..

## వంద రోజుల్లో పరిష్కరించలేం

**'రోజ్‌గార్ మేళా'ను ప్రారంభించిన మంత్రి నరేంద్రమోదీ**



దిల్లీ: కేంద్ర ప్రభుత్వంలో 10 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని పెట్టుకున్న లక్ష్యంలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్రమోదీ శనివారం 'రోజ్‌గార్ మేళా'ను ప్రారంభించారు. ఇందులో భాగంగా వివిధ రాష్ట్రాల నుంచి ప్రభుత్వ ఉద్యోగా లకు ఎంపికైన 75వేల మందికి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఉపాధి కల్పన, స్వయం ఉపాధి కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యల్లో ఇదో కీలక మైలురాయి అని అభివర్ణించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ యువతను ఉద్దేశించి ప్రసంగించారు. "ప్రస్తుతం ప్రపంచం పరిస్థితి బాగో లేదు. కరోనా మహమ్మారి కారణంగా మనం వందేళ్లలోనే అదిపెద్ద సంక్షో భాన్ని ఎదుర్కొంటున్నాం. దీని ప్రభావం ప్రతి చోటా ఉంది. పెద్ద పెద్ద ఆర్థిక వ్యవస్థ లు కూడా సతమత మవు తున్నాయి. కరోనా దుష్ప్రభావాలైన నిరుద్యోగం, అధిక ద్రవ్యోల్బణం చాలా దేశాల్లో గరిష్ఠాలకు చేరుతున్నాయి. ఇలాంటి సమస్యలను కేవలం 100 రోజుల్లో పరిష్కరించుకోలేం. ఈ సవాళ్ల నుంచి బయటపడేందుకు భారత్ కూడా వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ఇందుకోసం కొన్ని సాహసాలు

తరువాయి 2లో..

### జీఎస్ఎల్‌వీ మార్క్ 3 ఎం-2 రాకెట్‌కు కౌంట్‌డౌన్



సూళ్లూరుపేట : భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఈ నెల 23న ఆదివారం అర్ధరాత్రి 12 గంటల 7 సెకండ్లకు జీఎస్ఎల్‌వీ మార్క్3 ఎం-2 రాకెట్‌ను ప్రయోగించ నుంది. ఈ నేపథ్యంలో 22న శనివారం అర్ధరాత్రి 12 గంటల7 సెకండ్లకు కౌంట్‌డౌన్‌ను ప్రారంభించేందుకు శాస్త్రవేత్తలు సన్నాహాలు చేస్తున్నారు. ఈ ప్రయోగానికి సంబంధించి షార్‌లో ఎంఆర్‌ఆర్ కమిటీ చైర్మన్ బీఎన్ సురేష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.

మూడు దశల రాకెట్‌ను అనుసంధానం చేసి.. ప్రయోగవేదిక

తరువాయి 2లో..

## గృహ నిర్మాణంలో ఏపీ దేశానికే రోల్ మోడల్

**- అమిత్ షా, మోదీ సారధ్యంలో భారతదేశం సురక్షితంగా ఉంది**

**- ఎంపీ (రాజ్యసభ) విజయసాయి రెడ్డి**



విశాఖపట్నం(విజయభాను న్యూస్) : గృహ నిర్మాణంలో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా శనివారం పలు అంశాలు వెల్లడించారు. గృహ నిర్మాణంలో ఏపీ ప్రభుత్వ పనితీరును గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఏపీ గృహ నిర్మాణ శాఖకు కేంద్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి హర్దీప్ సింగ్ చేతుల మీదుగా అవార్డు అందించారని అన్నారు. ఈ సందర్భంగా పేదలందరికీ సొంత ఇళ్లు అందించాలని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారని అన్నారు. అత్యాధునిక టెక్నాలజీతో రాష్ట్రంలో జగనన్న కాలనీల నిర్మాణం జరుగుతోందని, గృహ నిర్మాణంలో ఇతర రాష్ట్రాలకు ఏపీ రోల్ మోడల్ గా నిలుస్తుందని అన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో చేపట్టిన పటిష్ట చర్యలు కారణంగా భారతదేశం

తరువాయి 2లో..

## అర్హులైన పేదలందరికీ ఇళ్లు

- వీధి లైట్లు, పారిశుధ్యం పై దృష్టి పెట్టాలి
- అవినీతికి తావులేని విధంగా వైద్య సేవలు
- డి.ఆర్.సి సమావేశం లో జిల్లా ఇంఛార్జ్ మంత్రి విడదల రజని



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : జిల్లాలో అర్హులైన పేదలందరికీ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా ఇంచార్జ్ మంత్రి విడదల రజని తెలిపారు. నవరత్నాలు పేదపేదలందరికీ ఇళ్ళు పథకం క్రింద జిల్లాలో 73 లే ఔట్ల లో 1,42,784 ప్లాట్లను సిద్ధం చేయడం జరిగిందని, ఇందులో 1,31,265 మంది లబ్ధిదారులను అర్హులుగా గుర్తించగా 1,19,680 మంది కి ఇప్పటికే పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని ఎర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ లో జిల్లా సమీక్షా సమావేశం జిల్లా ఇంచార్జ్ మంత్రి విడదల రజనిఅధ్యక్షతన జరిగింది. సమావేశం లో జిల్లా కలెక్టర్ మల్లిఖార్జున, జి.వి.ఎం.సి కమీషనర్ రాజా బాబు, పార్లమెంట్ సభ్యులు ఎం.వి.సత్యనారాయణ, ఎం.ఎల్.సి లు రవీంద్ర బాబు, వరుదు కళ్యాణి, వంశి కృష్ణ యాదవ్, శాసన సభ్యులు రామకృష్ణ బాబు, తిప్పల నాగిరెడ్డి, అదీప్ రాజు, ముత్తం శెట్టి శ్రీనివాస రావు, వాసుపల్లి గణేష్, ఫి.వి.జి.ఆర్. నాయుడు , నగర మేయర్ హరి వెంకట కుమారి, వి.ఎం.ఆర్.డి.ఏ ఛైర్పర్సన్ అక్కరమాని విజయ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

జి.వి.ఎం.సి కి చెందిన అభివృద్ధి పనులు, టీడ్కో హౌసింగ్, గడప గడపకు మన ప్రభుత్వం,ల వి.ఎం.ఆర్.డి.ఏ అభివృద్ధి పనులు, జగనన్న లే ఔట్లు, ప్రాధాన్యతా భవనాల పురోగతి , విద్య, ఆరోగ్య శాఖలు, పేదలందరికీ ఇళ్ళు అంశాలను ఎజెండా గా సమావేశం లో చర్చించారు. ఇళ్ల స్థలాల పై శాసన సభ్యులు రామకృష్ణ

తరువాయి 2లో..

## ఆధార్ అడిగితేనే పారిపోయారంటే అది ఫేక్ పాదయాత్ర

**మంత్రి అంబటి రాంబాబు**



**తూర్పుగోదావరి, :** అమరావతి రైతులది ఫేక్ పాదయాత్ర అని మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. నిజమైన రైతుల కంటే రాజకీయ నాయకులు ఎక్కువగా ఉన్నారని, మధ్యలోనే ఆగిపోతుందన్నారు. ఆధార్ అడిగితేనే పారిపోయారంటే అది ఫేక్ పాదయాత్ర కాదా అని ప్రశ్నించారు. గత 40 రోజులుగా హైకోర్టు ఆదేశాలను ఉల్లంఘించి అమరావతి పాదయాత్ర చేశారని విమర్శించారు. రైతుల పేరుతో రాజకీయ నాయకులు పాదయాత్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాదయాత్రకు విరామం తాత్కాలికం కాదని, శాశ్వత విరామమనివ్యాఖ్యానించారు.

తరువాయి 2లో..

## ఆ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి.. పవన్‌కు మహిళా కమిషన్ నోటీసులు



**అమరావతి, (విజయభాను న్యూస్) :** విశాఖ పరిణామాల అనంతరం మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మూడు పెళ్లిళ్లపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై మహిళా కమిషన్ తీవ్రంగా స్పందించింది. మూడు వివాహాలపై జనసేనాని చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని కమిషన్ ఛైర్మన్ వాసిరెడ్డి పద్మ అన్నారు. ఈ మేరకు పవన్‌కు కమిషన్ నోటీసులు జారీ చేసింది. "మహిళా లోకానికి పవన్ క్షమాపణ చెప్పాలి. భరణమిస్తే భార్యను వదిలించుకోవచ్చనే సందేశమిచ్చేలా పవన్ వ్యాఖ్యలున్నాయి. మహిళలను ఉద్దేశించి స్టెప్నీ అనే పదం వాడడం సరైంది కాదు.

పవన్ మాటలు మహిళా భద్రతకు పెనుప్రమా దంగా మారతాయి" అని పద్మ అన్నారు.






# పిల్లల్లో సృజనాత్మకతను వెలికితీయాలి

**- రవీంద్ర భారతి ప్రధానోపాధ్యాయులు ఎన్. గంగారాం**



శ్రీకాకుళం(విజయభాను న్యూస్): స్థానిక మండలవీధిలో గల రవీంద్రభారతి పాఠశాలలో దీపావళి సంబరాలు ముందస్తుగా ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగారాం మాట్లాడుతూ పిల్లలు చదువుతో పాటు ఆట పాటల్లోనూ ముందుండాలని, వాళ్లలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తియ్యాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రతీ విద్యార్థి బాగా చదువుకొని కళాశాలకు, తల్లి తండ్రులకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అలాగే ప్రతి కుటుంబంలో ఆనందాంగా దీపావళి పండుగ జరుపుకోవాలని దీప కాంతులతో ప్రతి ఇల్లు కలకలలాడాలని తెలుపుతూ, దీపావళి విశిష్టతను గురించి పాఠశాలలోని విద్యార్థులచే నాటకాల రూపంలో వివరించారు. దీపావళి పండుగ కుల మతాలకతీతంగా జరుపుకుంటారని తెలిపారు. అనంతరం తల్లిదండ్రుల సమావేశానికి విచ్చేసిన విద్యార్థుల తల్లిదండ్రులను గౌరవించి విద్యార్థుల మార్కుల జాబితాను అందించారు. పాఠశాల ఉపాధ్యాయులు వేసిన రంగవల్లికలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గంగారాం తో పాటు డీన్ నాగరాజు, డిటి రమేష్, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తల్లితండ్రులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి లఘు నాటిక పోటీల్లో
# కాశీపురం విద్యార్థుల ప్రతిభ

సర్వేజనా సుఖినోభవంతు కు సర్వత్రా ప్రశంసలు




దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : రాష్ట్రస్థాయి లో నిర్వహించిన లఘు నాటిక పోటీల్లో దేవరాపల్లి మండలంలోని కాశీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభను సాధించారు. ఈ నెల 21,22 తేదీల్లో విజయవాడ గుణదల లో ఎస్సిఈఆర్టి ( రాష్ట్ర విద్యా పరిశోధనా మండలి) ఆధ్వర్యంలో జరిగింది.

ఈ పోటీలకు ప్రతి జిల్లా నుండి ఒక టీమ్ చొప్పున 13 జిల్లాల నుండి 13 పాఠశాలల 8-9 తరగతి చదువుతున్న వివిధ పాఠశాలల టీమ్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో కాశీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సర్వేజనా సుఖినోభవంతు కు ప్రశంసలు. అలాగే రోల్ ప్లే రచయిత కొటాన రాంబాబు మాస్టారికి ప్రత్యేక ప్రశంసా పత్రం (కన్సిలేషన్ ప్రైజ్ ) ను రాష్ట్ర విద్యా పరిశోధన మండలి ఇన్చార్జి డైరెక్టర్ హెమరాణి చేతుల మీదుగా ప్రధానం చేయడం జరిగిందని రాంబాబు మాస్టారు విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ సాధించిన విద్యార్థులకు, ప్రత్యేక ప్రశంసా పత్రం అందుకున్న రోల్ ప్లే రచ ́యిత రాంబాబు మాస్టారికి స్కూల్ హెచ్ఎం ఎం.నాగమణితోపాటు ఉపా ధ్యాయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

## జిజిఎంపి పనులు తక్షణమే ప్రారంభం కావాలి

**- జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ -**

శ్రీకాకుళం : జిల్లాలో గడప గడపకు మన ప్రభుత్వం ( జిజిఎంపి ) కార్యక్రమంలో గుర్తించిన పనులలో ప్రారంభం కాని పనులన్ని తక్షణమే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎట్టి పరిస్థితిలోనూ అక్టోబర్ 30 నాటికి ప్రారంభం కాని పనులంటూ ఏమి ఉండరాదని కలెక్టర్ స్పష్టం చేశారు.

శనివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిజిఎంపిలో గుర్తించిన పనుల ప్రగతిపై ఎంపిడిఓలు, మునిసిపల్ కమిషనర్లు, నోడల్ అధికారులు,పీఆర్,ఆర్ అండ్ బి, ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీర్లతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

మొదటి పేజీ తరువాయి

# అర్హులైన పేదలందరికీ ఇళ్లు



బాబు మాట్లాడుతూ గతం లో అర్హులుగా భావించి గృహాలు మంజూరు చేసినప్పటికీ వారి పేర్లు లబ్ధిదారుల జాబితాల్లో లేవని, జాబితాను రీ వెరిఫై చేసి వారికె గృహాలను మంజూరు చేయాలనీ కోరారు. జి.వి.ఎం.సి కమీషనర్ రాజా బాబు స్పందిస్తూ డేటా ను రీ వెరిఫై చేసి జాబితాను పంపిస్తామని తెలిపారు. శాసన సభ్యులు ముత్తం శెట్టి శ్రీనివాస రావు, అదీప్ రాజు మాట్లాడుతూ పెందుర్తి, గాజువాక విలీన గ్రామాల్లో స్వీపర్ల సంఖ్య సరిపడకపోవడం వలన పారిశుధ్యం అధ్వాన్నంగా తయారయ్యిందని అన్నారు. గత సంవత్సరం నుండి ఖాళీలు పూరించడం లేదని, గడప గడపకు వెళ్ళినపుడు ప్రజలు పారిశుధ్యం పై ప్రశ్నిస్తున్నారని తెలిపారు. వీధి లైట్లు వెలగడం లేదని, జి.వి.ఎం.సి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. జి.వి.ఎం.సి కమీషనర్ రాజా బాబు మాట్లాడుతూ 480 స్వీపర్ పోస్ట్ లను పూరించడానికి ఫైల్ పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ విషయం పై మంత్రి విడదల రజని స్పందిస్తూ వార్డ్ వారీగా ఉన్న దీర్ఘ కాలిక సమస్యలను వెంటనే పరిష్కరించడానికి చర్యలు చేపట్టాలని, చెత్త సేకరణ పట్ల నిర్లక్ష్యం సహించేది లేదని, అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించాలని కమిషనర్ కు ఆదేశించారు. సమస్యల జాబితా ప్రతిని తనకు అందించాలని, ఇక్కడ పరిష్కారం కానివాటిని ముఖ్యమంత్రి గారితో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. వి.ఎమ్.ఆర్.డి.ఏ ఛైర్పర్సన్ అక్కరమని విజయ నిర్మల మాట్లాడుతూ అర్బన్ లో నున్న 98 వార్డులలో అర్బన్ హెల్త్ క్లినిక్ లను, అంగన్వాడీ కేంద్రాలను ఏర్పాటు చేయాలనీ కోరారు. మంత్రి స్పందిస్తూ ఎక్కడెక్కడ అవసరం ఉన్నదో గుర్తించి తీర్మాణం చేసి ప్రతిపాదనలు పంపిస్తే ప్రభుత్వం తో చర్చించి ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు.

ఎం.ఎల్.సి రవీంద్ర బాబు మాట్లాడుతూ కైలాస గిరి, హెల్త్ అరీనా నిర్వహణ అధ్వాన్నంగా ఉందని, లైట్లు వెలగక అనేక మంది పాద చారులు ఇబ్బంది పడుతున్నారని దాని పై దృష్టి సారించాలని తెలిపారు. కలెక్టర్ స్పందిస్తూ ఇప్పటికే టెండర్లను పిలవడం జరిగిందని, కేబిలింగ్ వలన రహదారి దెబ్బ తిందని, త్వరలో వాకింగ్ ట్రాక్ కూడా మరమ్మతులు చేపడతామని తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం క్రింద చేపడుతున్న పనుల పురోగతి వివరాలు తెలియడం లేదని శాసన సభ్యులు తెలిపారు. పనుల వివరాలను, వాటి పురోగతి పై సభ్యులందరికీ సమాచారం అందించాలని మంత్రి సూచించారు. వైద్య సేవల గురించి స్పందిస్తూ అలసత్వానికి తావు లేకుండా ఆసుపత్రుల సేవలను చక్కదిద్దుతున్నామని, అనేక సంస్కరణల తో వైద్య శాఖను గాడి లో పెడుతున్నామని మంత్రి తెలిపారు. ఆరోపణల కోసం టోల్ ఫ్రీ నెంబర్ ను కూడా పెట్టడం జరిగిందని తెలిపారు. రిక్రూట్మెంట్ పాలసీ ని పద్ధతి ప్రకారంగా చేపడుతున్నామని అన్నారు. సింహాచలం గోశాల నుండి అడవివరం వరకు వేసిన బి.ఆర్.టి.ఎస్. రహదారి సమస్య, పంచ గ్రామాల సమస్య తీర్చాలని శాసన సభ్యులు ముత్తం శెట్టి, అదీప్ రాజు కోరారు. కోర్ట్ లో ఉన్నందున మరమ్మతులు చేసుకోలేకపోతున్నామని సామాన్య ప్రజలు బాధ పడుతున్నారని మంత్రి దృష్టికి తెచ్చారు.

ప్రభుత్వ అనుమతి తీసుకొని మరమ్మతులకు అవకాశం కల్పిస్తే బాగుంటుందని కోరారు. తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపించాలని మంత్రి సూచించారు. వాసుపల్లి గణేష్, గణబాబు మాట్లాడుతూ యు.జి.డి గృహాల పై ప్రజల్లో వ్యతిరేకత ఉందని, ఆ ప్రాజెక్ట్ ఎప్పటికి పూర్తి అవుతుందో తెలియజేయాలని కోరారు. కలెక్టర్, కమీషనర్ చర్చించి టైం లైన్ నిర్ణయించాలని, సమస్యలుంటే సానుకూలంగా పరిష్కరించుకోవాలని మంత్రి తెలిపారు.

# నూతన 104 సంచార వైద్య వాహనాలు ప్రారంభం

## ప్రజలకు మెరుగైన వైద్య అందజేయడం ప్రభుత్వ లక్ష్యం
## శాసన సభాపతి తమ్మినేని సీతారాం




**శ్రీకాకుళం, :** ప్రజలకు మెరుగైన వైద్య అందజేయడం ప్రభుత్వ లక్ష్యం అని శాసన సభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. వైద్యులు విధానం ( ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్) లో భాగం గా జిల్లాకు కొత్తగా రెండు నూతన 104 సంచార వైద్య వాహనాలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఇందులో భాగంగా శ్రీకాకుళం రూరల్ కు ఒక వాహనం ఆమదాలవలస మండలం కు ఒక వాహనం ను కేటాయించారు. ఆమదాలవలస వాహనంను గౌరవ ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం క్యాంపు కార్యాలయంలో జండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. శ్రీకాకుళం వాహనాన్ని సింగుపురం ఎంపీపీ అంబటి నిర్మల శ్రీనివాస్, జిల్లా వైద్యాధికారి బొడ్డేపల్లి మీనాక్షి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉండే ప్రజలకు మెరుగైన, ఉచితంగా వైద్య సదుపాయం అందించడం దీని ముఖ్య ఉద్దేశమని ప్రజలంతా ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని అన్నారు . జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి శ్రీమతి బొడ్డేపల్లి మీనాక్షి మాట్లాడుతూ ప్రతిరోజు పీహెచ్ సి వైద్యులు 104 వాహనం ద్వారా విలేజ్ హెల్త్ క్లినిక్స్ లో వైద్య శిభిరాలు నిర్వహిస్తారు . దీనిలో సంబంధిత ఆరోగ్య సిబ్బంది ఎం.ఎల్.హెచ్.పి, ఎ.ఎన్. ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొననున్నారు అని తెలిపారు. శ్రీకాకుళం 104 వైద్య సేవల జిల్లా మేనేజర్ ఉంగటి లక్ష్మణరావు మాట్లాడుతూ శ్రీకాకుళం రూరల్, ఆమదాలవలస మండలాల ప్రజలకు ప్రతిరోజు 104 వాహనాల ద్వారా వైద్య సేవలు అందించబడతాయని అన్నారు . ఈ కార్యక్రమంలో సింగుపురం పీహెచ్ సి వైద్యాధికారులు, వైద్యసిబ్బంది అలాగే దూసి పీహెచ్ సి వైద్యాధికారులు, వైద్యసిబ్బంది 104 డివిజన్ ల మేనేజర్ లు కె . ముకుందరావు ,జి .శివాజీ కె.ప్రదీప్ తదితరులు పాల్గున్నారు .

## ఆధార్ అడిగితేనే పారిపోయారంటే అది ఫేక్ పాదయాత్ర

టెంపుల్స్‌కు వెళ్లాల్సిన యాత్ర నియోజకవర్గాల నుంచి ఎందుకు వెళుతుందని మంత్రి అంబటి రాంబాబు ప్రశ్నించారు. అమరావతి యాత్ర రాజకీయా పాదయాత్రగా తయారయిందని దుయ్యబట్టారు. 'తెలుగుదేశం, జనసేన నాయకులు కలిపి చేస్తున్న పాదయాత్ర. ఒళ్లు బలిసిన వాళ్ల పాదయాత్ర. అరసవల్లి సూర్యదేవాలయానికి వెళ్లే అర్హత మీకు లేదు. పాదయాత్రలో ఉన్నవాళ్లంతా రైతులు కాదు... దోపిడీ దొంగలు, ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ, చంద్రబాబు లాంటివాళ్లు' అని మంత్రి మండిపడ్డారు.

## జీఎస్ఎల్వీ మార్క్ 3 ఎం-2 రాకెట్‌కు కౌంట్‌డౌన్

అమర్చాక.. అన్ని రకాల పరీక్షలు నిర్వహించారు. తర్వాత ప్రయోగ పనులను ల్యాబ్ ఆథరైజేషన్ బోర్డుకు అప్పగించారు. బోర్డు ఛైర్మన్ రాజరాజన్ ఆధ్వర్యంలో ల్యాబ్ మీటింగ్ నిర్వహించారు. రాకెట్‌కు మరోమారు తుది విడత తనిఖీలు నిర్వహించి లాంచ్ రిహార్సల్స్ కార్యక్రమాన్ని చేపట్టారు. కాగా ఈ ప్రయోగం ద్వారా యునైటెడ్ కింగ్‌డమ్‌కు చెందిన 5,200 కిలోల బరువు కలిగిన 36 ఉపగ్రహాలను నింగిలోకి పంపనున్నారు. ఇప్పటిదాకా పీఎస్ఎల్వీ రాకెట్‌లను మాత్రమే వాణిజ్యపరమైన ప్రయోగాలకు ఉపయో గించేవారు. ఇప్పుడు తొలిసారిగా జీఎస్ఎల్వీ మార్క్3 రాకెట్‌ను వాణిజ్యపరమైన ప్రయోగాలకు వినియోగిస్తుండటం గమనార్హం.

## 100 ఏళ్లకోసారి వచ్చే సమస్య.. వంద రోజుల్లో పరిష్కరించలేం

చేయక తప్పట్లేదు. అడ్డంకులు ఎదురైనప్పటికీ ప్రజల ఆశీర్వాదం, సహకారంతో దేశాన్ని ఆర్థికంగా రక్షించుకోగలుగుతున్నాం" అని మోదీ తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా భారత్ ఐదో ఆర్థికశక్తిగా అవతరించడంపై మోదీ హర్షం వ్యక్తం చేశారు. గత ఎనిమిదేళ్లలో మన దేశం 10వ స్థానం నుంచి 5వ స్థానానికి ఎగబాకిందని ప్రధాని ఈ సందర్భంగా తెలిపారు.

ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల నుంచి కేంద్ర మంత్రులు, భాజపా ఎంపీలు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన యువతకు మోదీ నియామకపత్రాలను పంపించగా.. వాటిని మంత్రులు, ఎంపీలు అందజేశారు. ఇప్పుడు కొత్తగా నియమితులైన 75వేల మంది.. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని 38 మంత్రిత్వ శాఖలు, విభాగాల్లో చేరనున్నారు.

# కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి పంకజ్-చౌదరికి ఘనంగా వీడ్కోలు



గాజువాక : విశాఖ పర్యటనలో భాగంగా డిల్లీ నుండి వచ్చి తిరిగి ప్రయాణమయిన కేంధ్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరికి విమానాశ్రయంలో బీజేపి జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి , ఎయిర్ పోర్టు అడ్వైజరీ కమిటీ సభ్యులు కరణంరెడ్డి నరసింగరావు రాష్ట్ర ప్రొటోకాల్ కన్వీనర్ బాల.రాజేశ్వ రరావు మండల అధ్యక్షులు నాగేశ్వరరావు,రైల్వే డిఆర్ఎమ్ సత్పతి ఘణంగా వీడ్కోలుపలికారు.

# ఏపీకి తుపాన్ ముప్పు తప్పినట్టేనా..?



**విశాఖపట్నం** : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారింది. ఆదివారం ఉదయానికి తీవ్ర వాయుగుండంగా రూపాంతరం చెందుతుందని విశాఖ వాతావరణ శాఖ డైరెక్టర్ సునంద తెలిపారు. ఎల్లుండి తీవ్ర అల్పపీడనం.. తుపాన్‌గా మారనుంది. 25న బంగ్లాదేశ్ వద్ద తీరం దాటే అవకాశం ఉంది.తుఫాన్ ప్రభావం తెలుగు రాష్ట్రాలపై ఉండదని విశాఖ వాతావరణ కేంద్రం తెలిపింది. మత్స్యకారులు సముద్రం లోపలికి వేటకు వెళ్ళరాదని, శనివారం రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడ ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. రానున్న రెండు రోజులపాటు వాతావరణం పొడిగానే ఉంటుందని వాతావారణ కేంద్రం వెల్లడించింది.

# గృహ నిర్మాణంలో ఏపీ దేశానికే రోల్ మోడల్

ప్రస్తుతం ఎంతో సురక్షితంగా ఉందని విజయసాయి రెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన పుట్టిన రోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ ట్వీట్ చేశారు. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరుడి ఆశీస్సులుతో కలకాలం ఆరోగ్యంగా ఉండాలని, దేశానికి మరిన్ని సేవలందించాలని కాంక్షిస్తున్నానని అన్నారు.

## డాక్యుమెంట్స్ పోయినవి

నాపేరు Dandamudi Rajesh, S/o. Dandamudi Ramakrishna Prasad అప్పూఘర్ నుండి మద్దిలపాలెం నా బైక్ పై వెలుతుండగా దారిలో ఓరిజినల్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నంబర్ : 343/1971 VISAKHAPATNAM (RO) మరియు డాక్యుమెంట్ నంబర్ : 3715/1971 రెక్టిఫికేషన్ డీడ్ VISAKHAPATNAM (RO) పడిపోయినవి. దొరికిన వారు ఈ ఫోన్ నంబర్ ను సంప్రదించగలరు. దొరికిన వారికి తగిన పారితోషకం ఇవ్వబడును.
Ph: 96186 78955

## CHANGE OF NAME

I, SONY MUMMANENI (OLD NAME) W/o. SIVAJI GANESH MUMMANENI Resident of: QUARTER NO.C-8, SEIL RESIDENCY COLONY, MALLIVEEDU, L KOTA MANDALAM, VIZINAGARAM. change my name from SONY MUMMANENI (OLD NAME ) to SONY BODDULURI (NEW NAME) hence forth I am being Called as SONY BODDULURI (NEW NAME ) For All Purpose.

## CHANGE OF NAME

I, ASHOK DATLA (OLD NAME) S/o. GOPAL RAJU DATLA Resident of : 11-49/12, SWAMYAMKRUSHI NAGAR, NEAR MASJID, KOMMADI JUNCTION, VISAKHAPATNAM. change my name from ASHOK DATLA (OLD NAME ) to ASHOK VARMA DATLA (NEW NAME) hence forth I am being Called as ASHOK VARMA DATLA (NEW NAME ) For All Purpose.

## CHANGE OF NAME

I, BANNUR NARENDRA YASHASWINI (OLD NAME) W/o. SANDEEP MUNNANGI Resident of: 17-38-6, VENKANNAPALEM, PEDAGANTYADA , VISAKHAPATNAM. change my name from BANNUR NARENDRA YASHASWINI (OLD NAME) to YASHASWINI MUNNANGI (NEW NAME) hence forth I am being Called as YASHASWINI MUNNANGI (NEW NAME ) For All Purpose.


## డిసెంబర్ నెలాఖరు నాటికి నీరు అందేలా చర్యలు చేపట్టండి
### ఉద్దానం ప్రోజెక్ట్ పనులు వేగవంతం చేయాలి
### జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

శ్రీకాకుళం(విజయభాను న్యూస్) : జిల్లాలో ఉద్దానం ప్రోజెక్ట్ పనులు వీలైనంత త్వరగా పూర్తిచేసి డిసెంబర్ నెలాఖరు నాటికి నీరు అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ పేర్కొన్నారు. సుమారు రూ.700 కోట్లతో మంజూరు అయిన ఉద్దానం పనులకు సంబంధించి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సంబంధిత ఇంజనీర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ చివరి నాటికి మొదటి రెండ క్లస్టర్ ( అనంతరం, కేదారిపురం) లో గల సుమారుగా 136 గ్రామాలకు నీరు విడుదల చేయాలని సంబంధిత ఇంజనీర్లుకు ఆదేశించారు. అలాగే ఎక్కడైతే పైపు లైన్స్ వేసేందుకు ఇబ్బందులు ఉన్నాయో ఆయా మండలాల్లో మండల రెవెన్యూ అధికారులతో కలసి సమస్య లేకుండా చేయాలని, మండల రెవెన్యూ అధికారులు కూడా వివరణ ఇవ్వాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం.రాజేశ్వరికి జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అలాగే వంశధార రివర్ క్రాసింగ్ పనిని నవంబర్ 20వ తేది నాటికి పూర్తి చేయాలన్నారు. మొత్తం డిఐ లైన్ సేకరణ కూడా నవంబర్ 15 తేది నాటికి పూర్తి చేసి, లేయర్ నవంబర్ 30 తేది నాటికి పూర్తిచేయా లన్నారు. విద్యుత్ కి సంబంధించిన పనులు త్వరితగతిన పూర్తి చేసి వెంటనే సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీరును ఆదేశించారు.

## నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు



మాకవరపాలెం (విజయభాను న్యూస్) : మాకవరపాలెం మండలం తాడపాల వద్ద విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. ఈ విషయం తమ దృష్టికి వచ్చిందని, దీనిపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని విద్యుత్ అధికారులు పేర్కొన్నారు. వాగులో నీటి ప్రవాహం తగ్గుముఖం పట్టిన వెంటనే తగు చర్యలు తీసుకుంటామని విద్యుత్ అధికారులు తెలియజేశారు.

# మూడు రోజులు ముందుగా టిడ్కో గృహ లబ్ధిదారులకు దీపావళి వెలుగులు

## మున్సిపల్ శాఖామాత్యులు ఆదిమూలపు సురేష్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విశాఖ జిల్లాలో టిడ్కో గృహ లబ్దిదారుల కుటుంబాలకు దీపావళి వెలుగులు మూడు రోజులు ముందుగానే వచ్చాయని రాష్ట్ర మున్సిపల్ శాఖా మాత్యులు ఆదిమూలపు సురేష్ అన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక ఎ.యు కన్వెక్షన్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన టిడ్కో గృహ లబ్దిదారులకు పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ జిల్లాలో 13 ప్రాంతాలలో టిడ్కో గృహ లబ్దిదారులకు గృహ నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. పేద ప్రజలకు సొంత ఇంటి కలను నిజం చేస్తూ నేడు ఇళ్లపట్టాల పంపిణీ కార్యక్రమం చేపట్టామన్నారు. ఇంటి నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలలో రాజీ లేకుండా ఇళ్ల నిర్మించడం జరిగిందన్నారు. లబ్దిదారులకు 16 చదరపు గజాల చొప్పన రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందన్నారు. అంతే కాక అత్యంత ఖరీదైన ప్రాంతాలలో ఇళ్ల నిర్మిస్తున్నామన్నారు. పేదలకు విద్య, వైద్యం, సొంత ఇళ్లకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. పట్టణీకరణ ఒక సమస్య కాకుండా అవసరంగా భావించాలన్నారు. రాష్ట్ర సరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్ నాధ్ మాట్లాడుతూ ఉమ్మడి విశాఖలో అర్హులైన లబ్దిదారులను గుర్తించి గృహలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. గృహలతో పాటు లబ్దిదారులు నివసించేందుకు వీలుగా రోడ్లు, కాలువలు, విద్యుత్, మంచినీరు కనీస మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

టిడ్కో చైర్మన్ జె.ప్రసన్నకుమార్ మాట్లాడుతూ 300 చ.అ.ప్లాట్ విలువ రూ 6.55 లక్షలకు గాను, కేంద్రప్రభుత్వం రూ. 1.50 లక్షను, మిగిలిన మొత్తం రూ. 5.05 లక్షలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వమే సబ్సిడి ఇస్తుందని కేవలం రూ.1/- కే లబ్దిదారులకు రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున మాట్లాడుతూ విశాఖ జిల్లాలో 24192 ప్లాట్లలకు గాను ఇంతవరకు 5847 ప్లాట్లకు రిజిస్ట్రేషన్ పూర్తి అయినదన్నారు. ప్రస్తుతం 2632 ప్లాట్లను, ఈ సంవత్సరం చివరిలో రెండవ దశలో మూడు లోకేషన్లలో 5336 ప్లాట్లను, వచ్చే సంవత్సరం 17 లోకేషన్లలో 16,224ప్లాట్లను లబ్దిదారులకు అందజేయుటకు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో పార్లమెంటు సభ్యులు యం .వి.వి.సత్యనారాయణ, శాసనమండలి సభ్యులు వరుదు కళ్యాణి, పి.రవీంద్రబాబు, శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి, జి.వి.ఎం .సి కమిషనర్ రాజాబాబు, టిడ్కో ఎం డి శ్రీధర్, టిడ్కో డైరక్టర్ శ్రీమతి కె.నాగేశ్వరి, వివిద కార్పోరేషన్ల చైర్మన్లు, అధికారులు, అనధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ నల్లరాయి క్వారీని తనిఖీ చేసిన గనుల శాఖ అధికారులు

మాకవరపాలెం (విజయభాను న్యూస్): కోటవురట్ల మాకవరపాలెం మండలం ఉమ్మడి గ్రామమైన పీతల రామన్నపాలెంలో నిర్వహిస్తున్న అక్రమ నల్లరాయి క్వారీని గనుల శాఖ అధికారులు శనివారం తనిఖీ చేశారు. అయితే అధికారులు తనిఖీ చేసే సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో అధికారుల రిపోర్ట్ రాసుకొని వెళ్లడం జరిగింది.



## అనుమతులు త్వరితగతిన పూర్తికావాలి

శ్రీకాకుళం (విజయభాను న్యూస్) : జిల్లా పరిశ్రమల శాఖలో పెండింగులో ఉన్న అనుమతులన్ని నాలుగు రోజుల్లో పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రమోషన్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 71 ప్రతిపాదనలు రాగా, వాటిలో 52 ప్రతిపాదనలకు పూర్తి అనుమతులను మంజూరుచేయడం జరిగిందని అన్నారు.

## నిబంధనలు పాటించిన వారికే దీపావళి బాణసంచా అమ్మకాల అనుమతులు
### - ఏసీపీ శ్రావణ్ కుమార్



ములగాడ (విజయభాను న్యూస్): బాణ సంచా అమ్మకాలకు నిబంధనలు తప్పనిసరి అని నిబంధనలు పాటించిన వారికే దీపావళి బాణసంచా అమ్మకాల అనుమతులు ఇవ్వనున్నట్లు ఆర్బర్ ఇంచార్జ్ ఎ సి పి శ్రావణ్ కుమార్ వ్యాపారస్తులకు తెలిపారు. మల్కాపురం పోలీస్టేషన్ పరిధి శ్రీహరిపురం జీవీఎంసీ క్రీడా మైదానంలో బాణా సంచా అమ్మకాల దుకాణాలను పరిశీలించారు.ఈ సందర్భంగా బాణసంచా దుకాణా దారలకు ఏసీపీ శ్రావణ్ కుమార్ పలు సూచనలు చేస్తూ బాణాసంచా దుకాణా దారులు స్టాల్స్ లను ఎక్కడ ఏర్పాటు చేస్తారో దరఖాస్తు చేసుకున్న ప్రాంతాలను పరిశీలించి అనంతరం వారు పాటిస్తున్న నిబంధనల ప్రకారం దుకాణాలను పరిశీలించి నిబంధనలకు అనుగుణంగా ఉండే వాటికి అనుమతులు మంజూరు చేస్తామని అన్నారు. ప్రతి దుకాణానికి జీవీఎంసీ, అగ్నిమాపక సిబ్బంది నుంచి అనుమతులు పొందాలని, పైకప్పులకు కచ్చితంగా సిమెంట్, జి.ఐ షీట్లు, రేకులతో నిర్మించాలని, దుకాణాం, దుకాణానికి మధ్య 10 అడుగుల దూరం ఉండాలన్నారు. 200 లీటర్ల సామర్థ్యం ఉన్న డ్రమ్ములో నీరు, రెండు బక్కెట్లుతో ఇసుక, అందుబాటులో ఉంచుకోవాలని సూచించి, తాత్కాలికంగా ఏర్పాటు చేసిన దుకాణాలు కావడంతో 100 కేజీలకు మించి స్టాకును ఉంచకూడదని తెలిపారు. అదేవిధంగా మండుతున్న బాణసంచాలను దుకాణంలో ఉంచకూడదని మంటలను తక్షణమే ఆర్పివేయడానికి ఫైర్ ఎక్స్టింగిషర్లును సిద్ధంగా ఉంచడంతో పాటుగా విద్యుత్తు సరఫరాకు నాణ్యమైన తీగలు వాడాలని స్పష్టం చేశారు. ఎక్కడ పిల్లలు నేరుగా బాణాసంచా విక్రయించకూడదని వాహన పార్కింగ్ దుకాణాలకు దూరంగా ఉండాలని ప్రతి దుకాణం వద్ద పోలీస్, అగ్నిమాపకదళం విభాగాలకు సంబంధించిన ఫోన్ నంబర్లుతో కూడిన బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు.ఏసీపీ వెంట మల్కాపురం స్టేషన్ హౌస్ ఆఫీసర్ లూథర్ బాబు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఉచిత గుండె వైద్య పరీక్షల
# శిబిరానికి విశేష స్పందన



ములగాడ (విజయభాను న్యూస్): 58వ వార్డ్ ఉప్పర కాలనీలో ఆడారి తులసిరావ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పశ్చిమ ఇంచార్జ్ ఆడారి ఆనంద్ కుమార్ నాయకత్వంలో శనివారం ఏర్పాటు చేసిన ఉచిత గుండె పరీక్ష క్యాంపు కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఉచితంగా నిర్వహించిన పరీక్ష లకు మందులు కూడా ఉచితంగా పంపిణీ చేసారు. ఆపరేషన్ అవసరమైన రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు తగు సూచనలు తెలిపారు. స్థానిక ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ మాజీ స్టాండింగ్ కమిటీ మెంబర్ టౌన్ ప్లానింగ్ చైర్మన్ గులిగిందాల లావణ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆనంద్ కుమార్ ప్రజలకు ఇస్తున్నటు వంటి సంపూర్ణ సహాయ సహకారాలు వినియో గించుకోవాలని రాబోయే రోజుల్లో ఆడారి ఆనంద్ నాయకత్వాన్ని బలపరిచి ఈ ప్రాంత ఎమ్మెల్యేగా గెలిపించు కుంటే మన పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది, వార్డ్ అధ్యక్షులు గులి గిందాల కృష్ణ, పి ఆర్ ఓ గోవిందా, మాజీ కార్పొరేటర్ పిల్లా కన్నబాబు, నాయుడు, శ్రీను, వైద్య సిబ్బంది అప్పారావు, సత్యనారాయణ, గది శ్రీను, సుబ్బలక్ష్మి, కృష్ణమూర్తి, చిన్న సత్యనారా యణరెడ్డి, పిలక ప్రసాద్ కోట కృష్ణ, గౌరీ, సత్యవతి, రాజేశ్వరి, ముకుంద, రామకృష్ణ, సూర్యా రావు, రమణి, పెద్దాడ అప్పలరాజు, జగన్నాథం, రాంబాబు, కన్నబాబు పెద్ది రాజు, గాలి సన్యాసి రావు, అప్పలకొండ, స్పందన బాబురావు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా
# రైతు భరోసా కేంద్రాల వాలంటీర్లు పని చేయాలి



ఆనందపురం (విజయభాను న్యూస్) : ఆనంద పురం మండల వ్యవసాయ కార్యాలయం లో ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా రైతు భరోసా కేంద్రాల వాలంటీర్లు అందరూ పని చేయాలి అని వ్యవసాయ సహాయ వ్యవసాయ సంచాలకులు బి.విజయ్ ప్రసాద్ ఆదేశించారు. ఆనంద పురం మండలంలో 18 ఆర్ బి కే లు మరియు భీమిలి మండలం లో 13 ఆర్ బి కే లు రైతు భరోసా కేంద్రాలు వాలంటీర్లు కు విధులు భాద్యతలు గురించి ఆనందపురం వ్యవసాయ కార్యాలయం లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా భీమిలి మండల వ్యవసాయ అధికారిని బి శివ కోమలి మాట్లాడుతూ ప్రతి వాలంటీర్ ఆ గ్రామ పరిధిలో ఉన్న రైతుల అందరి యొక్క పూర్తి వివరాలు సేకరించి అందుబాటు లో ఉంచుకోవాలని, అలాగే పంట సాగు చేస్తున్న రైతులకు సాగు ధృవీకరణ పత్రం ద్వారా సంబంధిత బ్యాంక్ ల ద్వారా పంట రుణాలు పొందే విధానంని , కౌలు రైతులు 5 చొప్పున గ్రూపు గా (జే ఎల్ జి) ఏర్పాటు చేసి లోన్ పొందవచ్చు అని, అలాగే పంట సీజన్ అనంతరం ప్రొక్యూర్మెంట్ సమయం లో రైతులకు ,రైతు భరోసా సిబ్బందికి సహాయకులు గా పని చేయాలి అని తెలిపారు. ఈ సందర్భంగా ఆనందపురం మండల వ్యసాయ అధికారిని సి హెచ్ .సంధ్య రత్న ప్రభ మాట్లాడుతూ సచివాలయలకు అనుసంధా నంగా పని చేస్తున్న పాత వాలంటీర్ ల లో ఒకరిని రైతు భరోసా కేంద్రం కి వాలంటీర్ గా ప్రభుత్వం నియమించిం దన్నారు. విత్తనాలు, ఎరువులు రైతు లకు సరఫరా ,మరియు పంట నమోదు మరియు రైతు శిక్షణ కార్య క్రమాలు చేసే సమయంలో విలేజ్ అగ్రికల్చరల్/ హార్టికల్చరల్ అసిస్టెంట్ లకు సహాయకులుగా పని చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో భీమిలి డివిజన్ వ్యవ సాయ సహాయ సంచాలకులు బి. విజయ్ ప్రసాద్ ,ఆనందపురం మండల వ్యవసాయ అధికారిని సి హెచ్ సంధ్య రత్న ప్రభ, బి.శివ కోమలి పాల్గొన్నారు.

# జల్ జీవన్ మిషన్ ద్వారా బోర్లు తీసే కార్యక్రమం



డ్రిల్లింగ్ చేస్తున్న దృశ్యం

కొయ్యూరు (విజయభాను న్యూస్) : కొయ్యూరు మండలం వెలగలపాలెం పంచాయతీలో ప్రజలు మంచి నీటికోసం ఇబ్బంది పడకూడదని సర్పంచ్ ఇడవాడ రత్నకుమారి ఆధ్వ ర్యంలో జల్ జీవన్ మిషన్ ద్వారా మంచి నీటి బోర్లు తీయటం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గొడ్డేటి మహేష్, సత్యనారాయణ, వార్డు సభ్యులు ఇడవాడ సరస్వతి, పంచాయతీ కార్యదర్శి సన్యాసిరావు, ఇంజనీటింగ్ అసిస్టెంట్ గణపతి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## సాధ్యమేనా...?

దేశంలో ప్రతి ఒక్కరికి ఇంటర్నెట్ సేవలను అందించడం తమ ప్రభుత్వ లక్ష్యమని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇటీవల ప్రకటించారు. ఇండియా మొబైల్ కాంగ్రెస్ ఆరో ఎడిషన్‌లో కొన్ని కార్పొరేట్ సంస్థలు అందించే 5జి సేవలను ప్రారంభిస్తూ ఆయన చేసిన ఈ ప్రకటన చర్చనీయాంశంగా మారింది. 5జి సేవలతో దేశంలో టెలికాం విప్లవం రానుందని కూడా ప్రధాని వ్యాఖ్యానించారు. ఈ సేవల మూలంగా ఇంటర్నెట్ వేగం పెరుగుతుంది. డౌన్‌లోడ్, అప్‌లోడ్ సమయం ఎంతో తగ్గిపోతుంది. అనేక కొత్త సాంకేతికతలను తేలికగా సాధించవచ్చు. అయితే, టెలికాం రంగంలో అత్యంత కీలకమైన ప్రభుత్వ రంగ సంస్థ బిఎస్ఎన్ఎల్‌ను విస్మరించి ఆ లక్ష్యాలను అందుకోవడం సాధ్యమేనా అన్నది అత్యంత కీలకమైన ప్రశ్న! దేశంలో 4జి సాంకేతికతను ప్రారంభించి ఏళ్లు గడిచిపోయాయి. ఇప్పుడు ఏ కార్పొరేట్ సంస్థలైతే 5జి సాంకేతికతను అందించడానికి ఉరుకులు పెడుతున్నాయో, దాదాపుగా అవే సంస్థలు 4జి సాంకేతికతను కూడా మార్కెట్ చేశాయి. అయితే, దేశంలో అన్ని మారుమూల ప్రాంతాలకు 4జి సేవలు అందాయా అంటే లేదనే సమాధానం వస్తుంది. కరోనా రక్కసి కోరలు చాచి విరుచుకుపడిన సమయంలో దేశంలో డిజిటల్ అంతరం ఎంతగా ఉందో స్పష్టంగా చూశాం. స్మార్ట్ ఫోన్లు కొనలేని దుస్థితిలో దేశవ్యాప్తంగా కోట్లాది కుటుంబాలు వున్నాయన్న సంగతిని కరోనా బట్టబయలు చేసింది. స్మార్ట్ ఫోన్లు ఉన్న వారు కూడా సిగల్ అందక చెట్లు, గుట్టలు ఎక్కి నానా తంటాలు పడాల్సిన దుస్థితి ఎందుకు ఏర్పడింది? ప్రధాని వత్తాసు పలికిన కార్పొరేట్ సంస్థలు గిట్టుబాటు కాదన్న కారణంతో సిగల్స్‌కు అవసరమైన మౌలిక వనరులను ఆ ప్రాంతాల్లో ఏర్పాటు చేయకపోవడం వల్లే కదా! ఇప్పుడు ఆ సంస్థలకే 5జి సేవలను అప్పగించి డిజిటల్ సమానత్వాన్ని సాధిస్తామంటే నమ్మడం ఎలా?

ప్రభుత్వరం బిఎస్ఎన్ఎల్ దేశంలోని మారుమూల ప్రాంతాలకు సైతం నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకుంది. టెలికాం వ్యవస్థను, టెలిఫోన్‌ను సామాన్యుడికి చేరువగా తీసుకువెళ్లింది. 3జి సాంకేతికతను దేశంలో ప్రవేశపెట్టిన ఘనత కూడా ఆ సంస్థదే! ఒకప్పుడు దేశానికి 3జి సాంకేతికతను పరిచయం చేసిన బిఎస్ఎన్ఎల్ ఇంకా 4జి లోకి అడుగు పెట్టనే లేదు! ఈ ఏడాది నవంబర్‌లో ఆ సంస్థ 4జి లోకి అడుగు పెడుతుందని, వచ్చే ఏడాది చివరినాటికి 5జి సాంకేతికతను అందిపుచ్చుకుంటుందని చెబుతున్నారు. ఇది ఆచరణలోకి వచ్చేంతవరకు సందేహమే! మరోవైపు పాలక వర్గాల సహకారంతో జియో, ఎయిర్‌టెల్, వోడా వంటి కార్పొరేట్లు బిఎస్ఎన్ఎల్ మార్కెట్‌ను పట్టణ ప్రాంతాల్లో కబ్జా చేశాయి.

ప్రభుత్వ అధికారిక లెక్కల ప్రకారం దేశ వ్యాప్తంగా 24,680 గ్రామాలకు 4జి సేవలు అందడం లేదు. వాస్తవంలో ఈ సంఖ్య ఇంకా ఎక్కువ ఉండే అవకాశం ఉంది. ఈ గ్రామాలకు ఆ సేవలను విస్తరింపచేయడానికి ఘనత వహించిన కార్పొరేట్లు ముందుకు రావడం లేదు. భద్రతా కారణాల రీత్యా సున్నితమైన ప్రాంతాల్లోనూ, ఉగ్రవాద ప్రభావిత ప్రాంతాల్లోనూ ఇంకా 2జి సాంకేతికతనే కొనసాగిస్తున్నారు. ఈ ప్రాంతాల్లోని ప్రజానీకం కూడా పూర్తి స్థాయిలో ఇంటర్‌నెట్‌ను అందిపుచ్చుకుంటేనే ప్రధాని చెప్పిన టెలికాం విప్లవం సాకారమవుతుంది. అది జరగాలంటే, డిజిటల్ కనెక్టివిటీని మారుమూల ప్రాంతాలకు విస్తరించడంతో పాటు, డేటా ధరను అందుబాటులో ఉంచి తీరాలి. బిఎస్ఎన్ఎల్ నూరు శాతం దేశీయ పరిజ్ఞానాన్ని వినియోగించి 4జి సాంకేతికను రూపొందించింది. 5జి కి కూడా అదే లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. ఆత్మనిర్భర్ భారత్ పేరుతో స్వదేశీ జపం చేసే మోడీ సర్కారుకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా బిఎస్ఎన్ఎల్ 4జి ని ప్రజానీకానికి అందించాలి. 5జి సాంకేతికకు అవసరమైన స్పెక్ట్రమ్‌ను కేటాయించడంతో పాటు అడ్డంకులు తొలగించాలి. దీనివల్ల డేటా ధరలు తగ్గుముఖం పడతాయి. ఆత్మనిర్భర్ భారత్ నినాదాన్ని ఆచరణలో చూపిన తొలి ప్రభుత్వ రంగ సంస్థగా బిఎస్ఎన్ఎల్ నిలుస్తుంది. దీంతో పాటు ఆ సంస్థ పునరుద్ధరణకు ప్రకటించిన 67,464 కోట్ల రూపాయల ప్యాకేజిని తక్షణం విడుదల చేసి, విస్తరణ పనులు ముమ్మరం చేయాలి. అప్పుడే డిజిటల్ లక్ష్యాలు దేశ ప్రజలందరికీ అందుతాయి.

# గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే సీఎం జగన్మోహన్ రెడ్డి ధ్యేయం

### సర్పంచ్ లాలం లక్ష్మీ అప్పలకొండ



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : గ్రామీణ ప్రజలకు మెరు గైన వైద్యం అందిం చడమే సీఎం జగన్మో హన్ రెడ్డి ధ్యేయ మని భోగాపురం సర్పంచ్ లాలం లక్ష్మీ అప్పల కొండ అన్నారు. శని వారం మండలంలో గల భోగాపురం సచివాల యం పరిధిలో పిహెచ్‌సి వైద్యాధికారిని అలేఖ్య ఆధ్వర్యంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్య క్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ మాట్లా డుతూ వైద్యులు అందించే సేవలను ప్రజలు సద్వినియోగంచేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో... చిప్పాడ సర్పంచ్ రాజాన నాయుడుబాబు, పీహెచ్ సి సిబ్బంది వేణుగోపాల్, అప్పల కొండ, సచివాలయ సిబ్బంది , ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ జైలు నుంచి బెయిల్‌పై విడుదలైన జనసేన నేతలు



**విశాఖపట్నం,** (విజయభాను న్యూస్) : విశాఖ విమానాశ్రయం వద్ద ఏపీ మంత్రుల వాహనాలపై దాడి ఘటనలో అరెస్టు అయిన జనసేన నాయకులు శనివారం సాయంత్రం బెయిల్‌పై జైలు నుంచి విడుదలయ్యారు. ఈ కేసులో అరెస్టయిన 61 మంది జనసేన నాయకులు, కార్యకర్తలను రూ.10వేల పూచీకత్తుపై ఇటీవల కోర్టు విడుదల చేసింది. మిగిలిన 9 మంది నేతలపై 307 సెక్షన్ తొలగించి 326 సెక్షన్‌గా మార్చి ఈనెల 28 వరకు రిమాండ్ విధించింది. అయితే, నిన్న హైకోర్టు వీరికి బెయిల్ మంజూరు చేసింది. దీంతో కోన తాతారావు, సుందరపు విజయ్‌కుమార్, పంచకర్ల సందీప్, కొల్లూరి రూప, పీతల మూర్తి యాదవ్, పీవీఎస్ఎన్ రాజు, చింతపల్లి శ్రీను, బోగి శ్రీనివాస్ పట్నాయక్, రాయపురెడ్డి కృష్ణ విశాఖ కేంద్ర కారాగారం నుంచి విడుదలయ్యారు. ఈ సందర్భంగా జైలు వద్దకు జనసేన కార్యకర్తలు భారీగా చేరుకుని సంఘీభావం తెలిపారు. వైకాపా సర్కారు అక్రమ కేసులు పెట్టి జైలు పాలు చేసిందని ఆరోపించారు. విడుదలైన నేతలకు సంఘీభావం తెలిపేందుకు వెళ్తున్న జనసేన నాయకుడు ప్రణవ్‌ను పోలీసులు నిర్బంధించారు.

# నవంబర్ 12న జాతీయ లోక్ అదాలత్

శ్రీకాకుళం : రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాలు అనుసరించి నవంబర్ 12 వ తేదీన శ్రీకాకుళంలో అన్ని కోర్టు సముదాయాలలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు అధ్యక్షులు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ , శ్రీకాకుళం గుత్తాల గోపీ తెలిపారు. ఈ సదర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీకాకుళంజిల్లా లో న్యాయ మూర్తులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా ప్రధాన న్యాయమూర్తులు, అందరు న్యాయ అధికారులను జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు పరిష్కారం చేయటం కోసం అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లాలో అదనపు జిల్లా న్యాయ మూర్తులు టీ . వెంకటేశ్వర్లు, జి. చక్రపాణి, శ్రీమతి కె. శ్రీదేవి, సీనియర్ సివిల్ జడ్జిలు శ్రీమతి కే. నాగమణి, శ్రీమతి ఎం.అనురాధ, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఆర్ సన్యాసి నాయుడు, ఇతర న్యాయమూర్తులు పాల్గొన్నారు.

## సమయం

# ఆశల పల్లకి

ఆ, క్షణంకై - ఆ, ఒక్క క్షణంకై;
ఈ క్షణాలు - ఈ అన్వేషణ
ఈ ఆరాటం - ఈ ఆర్బాటం
నిండు నూరేళ్ల జీవితం కావాలని
ఆ కాంక్ష - ఆ కాంక్ష - ఆ కాంక్ష
ఎక్కడున్నదో! నా పిట్టా!
ఎక్కడున్నదో ! నా గుట్టా! అని
వేదికి, వేదికి, వేదికి ఎన్నుకున్నా!
వివాహా మహోత్సవం ఏర్పాట్లు చేసుకున్నా! ... ॥ఈ క్షణం॥
బంధు మిత్రులను - ఆడపడ్చులను
ఆహ్వానించుకున్నా!
తోటి పెళ్లి తతంగాలు జరుపుకున్నా!
వేది పండితుతుల శోత్రాలతో,
మంగళ వాయుద్వాలతో,
అక్షింతాల - ఆశ్వీరవాదాలతో,
మూడుముళ్లు కట్టా! ... ॥ ఆ క్షణం॥
పసుపుబొత్తుల - బ్రహ్మముడులతో
అగ్నిసాక్షిగా ఉండాలని
- అగ్నిహోమము చుట్టూ;
చిలకట్టు కట్టె చిలక - చిటికిన వ్రేళ్లు పట్టుకొని
ఏడడుగులు నడ్చుకున్నా!
ముత్యాల తలంబ్రాల ముచ్చట్లు జరుపుకొన్నా!
ఆశల పల్లకి ఎక్కి ఊరేగించుకున్నా!
...॥ఆ క్షణం॥

రచయిత
యల్.సిద్ధు

# పంచాంగం

మాసం : ఆశ్వీయుజ ; తిథి : త్రయోదశి సా.4.44; ఉత్తర ప.2.18; రా.వ.10.56ల 12.34


ఆదివారం 23-10-2022

a **మేషం** : చేతివృత్తుల వారికి అంతంతమాత్రంగానే ఉంటుంది.ఖర్చులు మీ రాబడికి తగినట్లుగానే ఉంటాయి. కోర్టు వ్యవహారాలు, ఆస్తి తగాదాలు కొత్త మలుపు తిరుగుతాయి. రుణం ఏ కొంతైనా తీర్చాలన్న మీ యత్నం ఫలిస్తుంది. స్పెక్యులేషన్ రంగాల వారికి సామాన్యం. b **వృషభం** : రావలసిన ధనం అందటంతో తనఖా పెట్టిన వస్తువులు విడిపించుకుంటారు. ఎదుటివారు మీ మాటలను తప్పుగా అర్థం చేసుకుంటారు. గృహంలో ఒక శుభకార్యం చేయాలనే ఆలోచన స్ఫురిస్తుంది. పిల్లలు, ప్రియతములతో కలసి విందులు, వేడుకలలో పాల్గొంటారు. స్త్రీలకు గుర్తింపు, రాణింపు లభిస్తుంది. C **మిథునం** : బంధువుల రాకపోకలు సంతోషాన్ని కలిగిస్తాయి. రావలసిన మొండిబాకీలు సైతం వసూలు కాగలవు. లిటిగేషన్ వ్యవహారాలలో జాగ్రత్త వహించండి. గృహోపకరణాలు కొనుగోలు చేస్తారు. అనుకోని బకాయిలు వసూలవుతాయి. వాహనం నడిపేటప్పు డు జాగ్రత్త అవసరం. ఆరోగ్యంపట్ల జాగ్రత్త వహించండి. d **కర్కాటకం** : వృత్తి, ఉద్యోగాలందు ఉన్న వారికి ఆదాయం బాగుంటుంది. ఆర్థిక పరిస్థితి ఆశా జనకంగా ఉంటుంది. కోర్టు వ్యవహారాలు పరిష్కార దిశగా సాగుతాయి. మిత్రుల సహకారంతో కొన్ని సమస్యలు పరిష్కారమవుతాయి. బాకీలు వసూలవుతాయి. సంఘంలో మీకు మంచి పేరు, ఖ్యాతి లభిస్తుంది. కుటుంబానికి మనశ్శాంతి లభిస్తుంది. e **సింహం** : ఆర్థిక విషయాలలో కొన్ని ఒడిదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ ముఖ్యుల సహకారం వలన సమసిపోతాయి. కొత్తగా చేపట్టిన వ్యాపారాల్లో లాభాలు పొందుతారు. పాత సమస్యలు మీకు అనుకూలించగలవు. టెక్నికల్, కంప్యూటర్, ఎలక్ట్రానికల్ రంగాలలోని వారికి చికాకులు తప్పవు. నూతన పరిచయాలు ఏర్పడతాయి. f **కన్య** : వృత్తి, వ్యాపార రంగాల వారికి అను కూలంగా ఉంటుంది. స్పెక్యులేషన్ రంగాల వారికి లాభం చేకూరుతుంది. ఆరోగ్యంలో చిన్న చిన్న సమస్యలు ఎదుర్కొన్నప్పటికీ నెమ్మదిగా సమసిపోతాయి. మీ కుమారుని మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. వాహనం నడుపుతున్నప్పుడు జాగ్రత్త అవసరం. g **తుల** : వృత్తి, వ్యాపార రంగాల వారికి అనుకూలంగా ఉంటుంది. స్పెక్యులేషన్ రంగాల వారికి లాభం చేకూరుతుంది. ఆరోగ్యంలో చిన్న చిన్న సమస్యలు ఎదుర్కొన్నప్పటికీ నెమ్మదిగా సమసిపోతాయి. మీ కుమారుని మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. వాహనం నడుపుతున్నప్పుడు జాగ్రత్త అవసరం. h **వృశ్చికం** : ఉద్యోగస్తులకు పై అధికారులవల్ల ఒత్తిడి, చికాకులు ఎక్కువవుతాయి. విద్యార్థుల ఆలోచనలు పక్క దారి పట్టేందుకు ఆస్కారం ఉంది. అనవసరపు వివాదాల్లో తలదూర్చి సమస్యలు తెచ్చుకోకండి. స్థిరాస్తికి సంబంధించిన చర్చలు సత్ఫలితాలను ఇవ్వగలవు. ప్రైవేటు సంస్థల్లోని వారికి శ్రమకు తగిన ప్రతిఫలం కానవస్తుంది. i **ధనుస్సు** : దంప తుల మధ్య చిన్న చిన్న అభిప్రాయబేధాలు తలెత్తుతాయి. అర్థాంతరంగా ఆపివేసిన పనులను పూర్తి చేస్తారు. ఆత్మీయుల నుంచి శుభాకాంక్షలు అందుకుంటారు. పీచు, నార, ఫోమ్, లెదర్ వ్యాపారస్తులకు మందకొడిగా ఉండును. కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటి పైనే శ్రద్ధ వహించండి. మీ ఆంతరంగిక విషయాలను గోప్యంగా ఉంచటం మంచిది. j **మకరం** : ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ఉమ్మడి వ్యాపారులకు ధన నష్టం కలిగే అవకాశం ఉంది. స్థిర చరాస్తుల విషయంలో జాగ్రత్త అవసరం. దంపతుల మధ్య అవగాహనా లోపం. రాజకీయ నాయకులు వాగ్దానాలు చేసి సమస్యలు తెచ్చుకోకండి. లాటరీ వ్యాపారస్తులకు సంతృప్తి కానవస్తుంది. k **కుంభం** : స్త్రీలకు కాళ్లు, తల, నరాలకు సంబంధించిన చికాకులు అధికంఅవుతాయి. చిట్స్, ఫైనాన్స్, బ్యాంకింగ్ రంగాల వారికి ఒత్తిడి పెరుగుతుంది. నిరుద్యోగులు భేషజాలకు పోకుండా వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవటం మంచిది. హామీలు, మధ్యవర్తిత్వాలకు దూరంగా ఉండటం మంచిది. L **మీనం** : సహోద్యోగులు, సన్నిహితులతో సమావేశం నిరాశాజనకంగా ముగుస్తుంది. స్త్రీలకు ఆరోగ్యంలో మెలకువ అవసరం. ఇప్పటిదాకా విరోధులుగా ఉన్న వ్యక్తులను సుముఖం చేసుకోగలుగుతారు. ఎంతో శ్రమించిన మీదట గాని అనుకున్న పనులు పూర్తి కావు.

# శ్రీరామచంద్రుడు.. సాక్షాత్తు దేవుడే!

## సంకీర్తన

రాముడు చెడ్డవాడంటూ ఇటీవల కాలంలో కొందరు కొన్ని వితండవాదాలు లేవదీస్తున్నారు. రాముడే కాదు లక్ష్మణుడూ అలాంటివాడేనని కూడా దబాయిస్తున్నారు. రాముడు మంచివాడైతే సీతాదేవిని అడవులెకందుకు పంపించాడని ప్రశ్నకూడా వేస్తున్నారు. వాటన్నిటికీ సమాధానమే ఈ ప్రయత్నం. వాల్మీకిని రామాయణం రాయమని ప్రోత్సహించడానికి వస్తాడు నారదుడు. పంపా తీరంలోని వనంలో హనుమంతుడినిచూసి, ఆయన మాటపై గౌరవంవుంచి, సుగ్రీవుడితో స్నేహంచేసాడు రాముడు. తనకథ, సీతవృత్తాంతం మొత్తం ఆయనకు చెప్పాడు. చెప్పిన తర్వాత, సుగ్రీవుడు రాముడితో అగ్ని సాక్షిగా స్నేహితులయ్యారు. రాముడు వానరుడితో స్నేహం చేశాడంటే అది అతడి సౌశీల్యాతిశయం గురించి చెప్పడమే. గుహుడు హీనజాతివాడైనా, పురుషుడైనందున అతనితో స్నేహం చేసినందువల్ల రాముడి సౌశీల్యం చెప్పడం జరిగింది. హీన స్త్రీ అయిన శబరితో స్నేహం చేయడంవల్ల రాముడు మిక్కిలి సౌశీల్యవంతుడయ్యాడు. వానరుడైన సుగ్రీవుడితో స్నేహమంటే మీదుమిక్కిలి సౌశీల్యం చూపడం జరిగింది. శ్రీరామచంద్రుడు ప్రశస్తమైన ధర్మజ్ఞానం గలవాడు. చేసిన ప్రతిజ్ఞ తప్పనివాడు. దానధర్మాలు, స్వాశ్రీతరక్షణ వల్ల లభించినయశస్సు, శత్రువులను అణచినందున వచ్చిన కీర్తి గలవాడు. సర్వజ్ఞుడు. బ్రహ్మజ్ఞాన సంపన్నుడు. ఆత్మతత్వం ఎరిగినవాడు. విష్ణువుతో సమానుడు. లోకాలను పాలించ సమర్థుడు. ప్రాణికోటిని రక్షించాలన్న కోరికున్నవాడు. ధర్మాన్ని తానాచరిస్తూ, ఇతరులతో ఆచరింపచేసేవాడు. అలా వచ్చిన నారదుడిని, గుణవంతుడు, అతివీర్యవంతుడు, ధర్మజ్ఞుడు, కృతజ్ఞుడు, సత్యశీలుడు, సమర్థుడు, నిశ్చలసంకల్పుడు, సదాచార సంపన్నుడు, సమస్త ప్రాణులకు మేలు చేయాలన్న కోరి కున్నవాడు, విద్వాంసుడు, ప్రియదర్శ నుడు, ఆత్మ వంతుడు, కోపాన్ని స్వాధీనంలో వుంచుకున్నవాడు, ఆశ్చర్యకరమైన కాంతిగల వాడు, అసూయ లేనివాడు, రణరంగంలో దేవదానవులను గడ-గడలాడించ గలవాడు ఎవరైనా వున్నారా ఈ భూలోకంలో? అని పదహారు ప్రశ్నలు వేస్తాడు వాల్మీకి. నారదుడు ఆ ప్రశ్నలకు సమాధానం చెప్తాడు. బాల్యంలోనే శ్రీరాముడు గుహుడు లాంటి (నీచ) జాతి వారితో సహవాసం చేయడంతో, ఆయన గుణ వంతుడు అయ్యాడు. తాటకాది రాక్షసులను చంపి వీర్యవంతుడు అయ్యాడు. గురువాజ్ఞ మీరక పోవడం-జనకాజ్ఞ జవదాటక పోవడం-పరశు రాముడిని చంపక పోవడం లాంటివి ఆయన ధర్మజ్ఞుడు అని తెలుపుతాయి. అయోధ్య కాండ వృత్తాంతమంతా శ్రీరాముడిని సత్యవాది గా-దృఢవ్రతుడిగా -సచ్చరిత్రుడుగా తెలుపుతుంది. విభీషణ శర ణాగతి ద్వారా రాముడి ఆత్మవంతుడి లక్షణాన్ని బయటపెడుతుంది. ఇంద్రజిత్తుపై కోపించక పోవడం, చేజిక్కిన రావణుడిని విడిచిపెట్టడం, రాముడి జితక్రోధత్వాన్ని తెలుపుతుంది. విరోధైన రావణుడిని మెచ్చు కోవడమంటే రాముడికి అసూయలేదనే కదా. ఇలానే రాముడు కాంతియుక్తుడనీ- భయం కరుడనీ పలు సందర్భాల్లో అర్థమవుతుంది. వాల్మీకి శ్లాఘించిన గుణాలు అసమానమైనవి. ఒక్కో గుణంలో అంతర్లీనంగా ఇంకొన్ని వుండడంతో అవి అనేకమయ్యాయి. మనుష్యమాత్రులందు ఇవి కనపడవు. ఇట్టి సుగుణ సంపత్తికలవాడు, ఇక్ష్వాకుల మహారాజు వంశంలో, రామా రామా రామా, అని లోకులు పొగిడే రామచంద్రమూర్తి అనే పేరుగలాయన మాత్రమే. అతివీర్యవంతుడాయన. అసమాన మైన-వివిధమైన-విచిత్రమైన శక్తిగలవాడు. సర్వం తెలిసినవాడు. నీతే ప్రధానం ఆయనకు. పరులకు హితమైన, ప్రియమైన మాటలు చెప్తాడు. శ్రీమంతుడు. ఎవరిపై శత్రు భావం లేకపోయినా, తనను ఆశ్రయించిన వారిని ద్వేషిస్తే, వారిని నాశనం చేసేవాడు. ఎత్తైన మూపురాలున్నవాడు.



# వివాదాస్పదమైన కెజిబివి స్పెషల్ ఆఫీసర్ వ్యహారం..

**- వేధింపులు తాళలేక డిప్రెషన్ లోకి 'టీచర్' - పాడేరు కెజిబివి లో కలకలం సృష్టించిన ఘటన**






అల్లూరిజిల్లా. విజయభాను.పాడేరు:జిల్లా కేంద్రానికి నడిబొడ్డున కూతవేటు దూరంలో ఉన్న పాడేరు కెజిబివి పాఠశాల వివాదాలకు మరోసారి వార్తలకు ఎక్కినా పరిస్థితి నెలకొంది. స్పెషల్- ఆపిసర్ కు విద్యార్థులకు మధ్య వివాదాలు జరుగుతూన సంఘటన చోటు చేసుకుంది. అధికాస్త మరువక ముందే అక్కడ పనిచేస్తూ ఉపాధ్యాయులకు స్పెషల్-ఆపిసర్ కు గత కొంతకాలంగా వివాదాలు జరుగుతూనే ఉన్నాయి. అది చిలికి చిలికి గాలి వానగా మరీనా చందంగా తయారైంది. ఆమె వేధింపులు తాళలేక ఓ ఉపాధ్యాయురాలు శనివారం ఏకంగా డిప్రెషన్ లోకి వెళ్లినా పరిస్థితి నెలకొంది. దింతో స్థానికంగా కలకలం రేపింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉంది.. పాడేరు కెజిబివి పాఠశాలలో సెప్టెంబర్ 9 వ తేదీన స్పెషల్ ఆపిసర్ వేధింపులు భరించలేక పోతున్నామని, సుమారుగా 80 మంది విద్యార్థులు ఉన్న పలంగా పెట్టె పేడ సర్దుకొని ఉదయాన్నే ఏకంగా జిల్లాకలెక్టర్ కార్యాలయనికి చేరుకుని మాకొద్దు ఈ ఎస్.ఓ మమ్మల్ని వేధిస్తోందని, మెనూ సక్రమంగా పెట్టకపోవడం, రన్నింగ్ వాటర్ కల్పించాలని కోరితే నిలదీస్తారా..?టి సి ఇచ్చి పంపేస్తాను అంటూ బెదిరింపు లకు పాల్పడుతుందని ఆరోపిస్తూ ఆందోళన చేపట్టారు. ఈ విషయం పాఠకులకు తెలిసిందే..!ఈ సమస్య పరిష్కారమై ఎన్నో రోజులు గడవక ముందే శనివారం అదే పాఠశాలలో సోషల్ ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న చంద్రకళఎస్.ఓ వేధింపులు భరించలేక డిప్రెషన్'లోకివెళ్లినా పరిస్థితి నెలకొంది.తోటిఉపాధ్యాయులు సకాలంలో చూడకపోతే ప్రాణ నష్టం జరిగుండేది.ఈ విషయం స్థానికంగా కలకలంరేపింది.హుటాహుటిన మీడియా అక్కడికి చేరుకుని జరిగినా వివరాలు చంద్రకళ కు, తోటి ఉపాధ్యాయులకు అడిగి తెలుసుకున్నారు. చంద్రకళ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ...ఈ పాఠశాలల్లో సెప్టెంబర్ 9 న చోటు చేసుకున్న సంఘటన దృష్టిలో పెట్టుకొని ఆ రోజు నుంచి ప్రతి ఒక్క టీచర్ ఏదో రకంగా వేదిస్తూనే వస్తున్నారని, నేనంటే ఏమనుకుంటున్నారు. ఉద్యోగాలు సక్రమంగా చెయ్యడం లేదని చిన్న రిపోర్ట్ ఇస్తే ఇంటికి వెళ్లి కూర్చోంటారు..? ఆ సంగతి మరిచి పోకండి.హుకుంపేట కెజిబివిలో అడిగితెలుసుకొండని బెదిరిస్తుందని,ఈ రోజు ఉదయం స్టాప్ మీటింగ్ జరుగుతున్న సమయంలోనాకు ఫోన్ రావడంలో దాని ఆపే క్రమంలో ఇక్కడ సమాచారం బయటికి వీడియో తీసి పంపుతున్నవా.. నీసంగతి తెలుస్తాను ఏమనుకొంటున్నావు నా వెనకాల పెద్ద అధికారులే ఉన్నారు. ఆరోజు రచ్చ చెయ్యాలని చూసారు.

ఎవరైనా నాను ఏమైనా చెయ్యగల్గరా..?నీవు అసలు అడదేనా.. అంటూ మీకు చెప్పలేని సంభోగ పదజాలంతో తోటి మహిళా అనికూడా చూడకుండా దూషించిందని, ఆమె దూషణలకు భరించలేక డిప్రెషన్ లోకి లోనై చావలను కొన్నానని మీడియా ముందు కన్నింటి పర్యంత మయ్యారు. ఉన్నత స్థాయి అధికారులు ఇక్కడ వచ్చి ఉద్యోగులందరికి విడి విడిగా విచారణ జరిపిస్తే ఎస్.ఓవేధింపుల కోసం నిజాలు బయటపడుతోందని, ఆమె వేధింపులకు బయపడి ముందుకొచ్చి ఎవ్వరు చెప్పలేక పోతున్నామని ఆమె అన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరిపించాలని, మాకు ప్రశాంతంగా పాటలు చెప్పుకొనే విదంగా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.





# ఆరోగ్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్ ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ మొదటి ట్రైల్ రన్ కార్యక్రమం భీమునిపట్నం మండలం మజ్జివలస సచివాలయం లో ఆర్. తాళ్ళవలస హెచ్ సి డాక్టర్ మల్లికార్జున రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా వైద్య అధికారి డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ విజయ లక్ష్మి, జిల్లా నోడల్ అధికారి రామి రెడ్డిసందర్శించారు. ముఖ్య అతిధులుగా భీమిలీ జెడ్ పి టి సి గాడు వెంకటప్పడు, భీమిలీ ఎం పి పి డీ వి సూర్య నారాయణ రాజు (వాసురాజు), మార్కెట్ కమిటీ చైర్మన్ యలమంచిలి సూర్యనారాయణ, జిల్లా వ్యవసాయశాఖ చైర్మన్ డి ఎ ఎ పి రాజు (పెదబాబు)తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ధన్వంతరి జయంతి ఉత్సవములు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) :ప్రాచీన ఆయుర్వేద వైద్యమునకు మూల పురుషులు భగవాన్ శ్రీ శ్రీ శ్రీ ధన్వంతరి ఉత్సవములు విశాఖ జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగినవి. ఈ కార్యక్రమంలో జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు నరవ పైడిరాజు ధన్వంతరి చిత్ర పటానికి పూలమాలతో ఆవిష్కరించి నారు. పైడిరాజు మాట్లాడుతూ ఎందరో మహానీయులకు చేస్తున్నట్టే భగవాన్ శ్రీ మహర్షి ధన్వంతరి జయంతి ఉత్సవాలను ప్రభుత్వం వారు అధికారం గా చేయాలని కోరడం జరిగింది. రాష్ట్ర. గౌరవ అధ్యక్షులు ఆరిపాక పెంటారావు జ్యోతి ప్రజ్వలన చేసినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంపడాపు నూకరాజు ఆయుర్వేద పుట్టిందే శ్రీ భగవాన్ ధన్వంతరి వారి మా కుల దైవంగా ఉండటం అదృష్టంగా భావిస్తున్నాం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లపల్లి అప్పలరాజు ,జిల్లా ప్రధాన కార్యదర్శి దేవగుప్త రమేష్, రాష్ట్ర కార్యదర్శి శ్రీ కుదిరిల్ల వెంకటరావు విశాఖ నగర అధ్యక్షులు ఆతవ సుబ్బారావు రాష్ట్ర నాయి బ్రాహ్మణ సేవా సంఘ సహాయ కార్యదర్శి వీరేశ్వర పు త్రినాథ్, జిల్లా కార్యనిర్వహణ అధ్యక్షులు గంద్రెడ్డి సన్యాసిరావు, విశాఖ జిల్లా కోశాధికారి గోవాడ సురేష్ కుమార్, విశాఖ జిల్లా యూత్ అధ్యక్షులు కోడూరు గణపతి, రావు విశాఖ నగర కార్యదర్శిలు కొడమంచిలి బాచి, జొన్నాడ శ్రీనివాసరావు మరియు విశాఖ జిల్లా నగర నాయి బ్రాహ్మణ సేవా సంఘ ప్రముఖులు పాల్గొన్నారు.

# ఎన్టీపీసీని సందర్శించిన ఎంపీ భీశెట్టి సత్యవతి

ఎంపీ సత్యవతిమ్మకు ఘనస్వాగతం పలికిన సిజిఎం జిసిచౌక్



పరవాడ (విజయభాను న్యూస్) : పార్లమెంటు సభ్యురాలు బీసెట్టి డా. వెంకట సత్యవతి శనివారం ఎన్టీపిసి సింహాద్రిని సందర్శించారు. సిజిఎం సింహాద్రి జి సి చౌక్ ఎంపికి ఆయన ఛాంబర్ వద్ద లాంఛనంగా స్వాగతం పలికారు. ఎన్టీపిసి సింహాద్రి కార్యకలాపాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వబడింది- కొనసాగుతున్న ప్రాజెక్టులు, బొగ్గు స్థానం, సియస్ అర్ కార్యకలాపాలు, అవార్డులు మరియు రివార్డులు మొదలైనవి. ఎన్టిపిసి నిర్వహణ కార్యకలాపాలను ప్రశంసించారు మరియు నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, ఉద్యోగావకాశాలు వంటి గరిష్ట ప్రయోజనాలు మరియు అవకాశాలను అందించినందుకు అభినందనలు తెలిపారు. , పిల్లలకు స్కాలర్‌షిప్‌లు, వైద్య శిబిరాలు నిర్వహించడం మరియు స్థానికులకు ఇతర సియస్ అర్ ప్రయోజనాలు. ఎన్టీపిసి నిర్వహణకు తన సహాయాన్ని అందజేస్తానని ఆమె హామీ ఇచ్చారు.సంకలప్‌లోని మోడల్ హౌస్, కంట్రోల్ రూం, 25 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్‌ను కూడా ఎంపీ సందర్శించి అధికారులతో సంభాషించారు

## ప్రజల వద్దకు ప్రజా ప్రతినిధి

# అనంతగిరి జడ్పీటీసీ దీసరి గంగరాజు



అనంతగిరి (విజయభాను న్యూస్) : అనంతగిరి మండలం పెదబిడ్డ పంచాయతీ మారుమూల గుమ్ముడుపాడు, గుర్రందాటు,మూలగరు,పట్టెగరు గ్రామాల్లో పర్యటించి వారి సమస్యలపై అద్యయనం చేసిన అనంతగిరి జడ్పీటీసీ దీసరి గంగరాజు వారి బృందంఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో వాగులు వంకలు, దాటుతూ కొండలు ఎక్కుతూ ప్రజలవద్దకు ప్రజా ప్రతినిధిగావారి సమస్యలపై అధ్యయనం చేసి తెలుసుకోవడం జరిగింది.ఆయా గ్రామాల్లో ప్రజలు జడ్పీటీసీ గంగరాజు తో మాట్లాడుతూ కంటిపురం నుండి గుర్రందాటు మీదుగా గుమ్ముడుపాడు, మూలగరు, 6, కిలోమీటర్ల రోడ్డు సౌకర్యం కల్పించాలని జడ్పీటీసీ దృష్టికి తీసుకురావడం జరిగింది. వర్షా కాలంలో అనారోగ్యాలు వచ్చినప్పుడు ఆసుపత్రికి వెళ్ళలంటే మా బాదలు వర్ణనాతీతం

ఎటువెళ్ళాలన్న గెడ్డలు దాటలేక,చాలా అవస్తలు పకహడుతున్నామని స్వాతంత్ర్యలు వచ్చి 75 ఏళ్ళు అవుతున్న మాకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదని జడ్పీటీసీ ముందు సమస్యలు ఏకరువు పెట్టారు. అనంతగిరి తెలుగు దేశం మండల అధ్యక్షుడు అంటిపర్తి. బుజ్జిబాబు కూడ ఆయా గ్రామల రోడ్డు సౌకర్యం కల్పించాలని,అంగన్వాడి సెంటర్లు మంజూరు చేయాలని జడ్పీటీసీ గారి దృష్టికి తీసుకుని వచ్చారు,పట్టెగరు వైసిపి నాయకుడు గంగునాయుడు మరమ్మతులకు గురి అయిన మోటారు బోరు మరమ్మతులు చేయించాలని జడ్పీటీసీ దృష్టికి తీసుకుని వచ్చారు జడ్పీటీసీ దీసరి.గంగరాజు మాట్లాడుతూ మీ రోడ్డు,మంచినీటి సమస్యపై జిల్లా కలెక్టర్ శ్రీ సుమీత్ కుమార్ గారి దృష్టికి జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీమతి జల్లిపల్లి.సుభద్ర గారి దృష్టికి తీసుకెళ్ళి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని లేని యెడల ప్రజలందరూ ఐక్యంగా ఉండి పోరాడి సాధించుకోవాలని ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో టోకురు సర్పంచ్ కిల్లో. మోస్య, అనంతగిరి సిపిఎం పార్టీ మండల కార్యదర్శిసోమేల.నాగులు,గిరిజన సంఘం కార్యదర్శి జన్ని.సుబ్బారావు, జన్ని.సింహాద్రి, తెలుగుదేశం నాయకులు సోవేరి.వెంకటరావు,జన్ని.అప్పారావు,పాడి.కృష్ణ,ఎస్.గంగన్న, గంగునాయుడు మరియు ప్రజలు పాల్గొన్నారు,





# రఘు ఇంజనీరింగ్ విద్యా కళాశాలలో యువజనోత్సవం




భీమునిపట్నం (విజయభాను న్యూస్) : విజయనగరం నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో భీమిలీ మండలం దాకమర్రి గ్రామం రఘు ఇంజనీరింగ్ కాలేజ్ అవరణ లో జిల్లా స్థాయి యువజనో త్సవములు జరిగాయి. ఈ కార్యక్రమానికి విశిష్ట విశిష్ట అతిథిగా ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి హాజరై పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం 70 సంవత్సరాలు స్వతంత్ర పూర్తి చేసుకున్న సందర్భంగా ఆజాదిక అమృత మహోత్సవం లో భాగంగా యువతరం ప్రతిధ్వని బయటకు తీసుకొని రావాలని అందులో భాగంగా ఈ కార్యక్రమంలో చాలా భాగాలలో పోటీలు ప్రారంభించారు. చదువుకోవాల్సిన సమయంలో చదువుకోవాలని సమయం విలువ తెలియాలని యువతకు ముఖ్యంగా విద్యార్థులు గ్రహించాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జేఎన్టీయూ గురజాడ విశ్వవిద్యాలయం రిజిస్టర్ ప్రొఫెసర్ స్వామినాయుడు మాట్లాడుతూ యువత చెడు మార్గమును వదిలి దేశం యొక్క విశిష్టతను తెలుసుకోవాలని కోరారు రఘు విద్యాసంస్థల చైర్మన్ రఘు కదిలింది మాట్లాడుతూ యువత దేశం గురించి తెలుసుకోవాలని దేశభక్తులు మన సంస్కృతి వారసత్వ సంపద పురాణాలు ఇతిహాసాలు తెలుసుకొని దేశమును ఉన్న స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు.ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులు రాష్ట్రం నుండి జాతీయ పోటీలలో పాల్గొనుటకు అర్హత సాధిస్తారని రఘు కాలేజీ ప్రాంగణంలో ఇటువంటి పోటీలు మరిన్ని జరగాలని వక్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు.

వివిధ పోటీల్లో పాల్గొన్న విజేతలకు రఘు విద్యా సంస్థ చైర్మన్ రఘు కలిదిండి విక్రమాదిత్య కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ ప్రొఫెసర్ శ్రీనివాసులు బహుమతులు అందజేశారు.

# ఉభయ రాష్ట్రాలలో భారత్ సమాజ్ పార్టీ అన్ని జిల్లాలో విస్తృతంగా పర్యటిన్నది



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల లో భారత్ సమాజ్ పార్టీ అన్ని జిల్లాలో విస్తృతంగా పర్యటిస్తున్నది అని జాతీయ అధ్యక్షులు చింతాడ సూర్యం మీడియా సమావేశంలో తెలియజేసారు నూతన బిఎస్పీ పార్టీగా తెలుగు రాష్ట్రాల్లో అవతరించబోతుంది అని మీడియా సమావేశంలో జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు చింతాడ సూర్యం గారు మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో పర్యటిస్తూ పార్టీ కరపత్రాలు రిలీజ్ చేసి బీఎస్పీ పార్టీ మ్యానుఫ్యాస్ట్ ప్రజలకు అందుబాటులో ఉండే లా అనేక మంది కార్యకర్తలు నాయకులతో కలిసి ప్రతీ పల్లె పల్లెకు ప్రచారము చేస్తున్నారు. అలాగే ఈ సందర్భంగా ఏపీ తెలం గాణ ఇన్చార్జి డైరెక్టర్ జెట్టి పాలెం వెంకటేష్ జంబావ రాజు కూడ తన కార్య వర్గముతో కూడా పల్నాడు జిల్లా మాచర్ల నియోజక వర్గంలో క్రియాశీలక సభ్యులుగా చేర్పించడం ఆనందకరమని తెలియ జేశారు. పార్టీ నిర్మాణం కోసం ప్రభుత్వ అధి కారులు కూడా సహకరించాలని ప్రచారము లో తెలియజేస్తున్నారు ప్రజలు కు రాజ్యాధికారము బీసీ ఎస్సీ ఎస్టీ ఓబిసి మైనార్టీ లకు రాజ్యాధికారం ఆత్మగౌరవం అని అన్నారు సంక్షేమం అభివృద్ధి అన్ని సమస్యలకు పరిష్కారం రాజ్యాధికారమే మాస్టర్ కి బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఆశయాలను మాన్యశ్రీ కాన్సిరాం గారి సిద్ధాంతాలతో మహాత్మ జ్యోతిరావు పూలే గుర్రం జాషువా గారి పెరియార్ రామస్వామి సాహుమహరాజ్ అల్లూరు సీతారామ రాజు కుమరంభీం మదర్ తెరెసా మొదలగు ఈ దేశ మూల పురుషులు ఆశయాలను సాధించే క్రమములో ప్రతీ ఒక్కరూ భారత్ సమాజ్ పార్టీ అయిన బీఎస్పీ పార్టీ లో ఆంధ్రప్రదేస్ తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లా కమిటీలను నియోజకవర్గ కమిటీలను పూర్తి చేసే క్రమములో ప్రతిఒక్కరు ను కూడా సభ్యత్వాలు ను తీసుకోవాలి అని ప్రచారం చేస్తున్నారు భారత్ సమాజ్ పార్టీ వర్ధిల్లాలి నూతన బీఎస్పీ పార్టీ వర్ధిల్లాలి అని నిరంతరమూ ప్రతీచారము చేయటము జరుగుతుంది అని అన్నారు తేదీ అనకాపల్లి జిల్లాలో 21,,10,,2022 శుక్రవారం ప్రచారము సాగింది అని అన్నారు భారత్ సమాజ్ పార్టీ బీఎస్పీ వైజాగ్ జాతీయ కార్యాలయం ఆంధ్ర ప్రదేశ్ లో మీడియా సమావేశంలో తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు ముఖ్య నాయకులు మల్లు వలస సూర్యనారాయణ చెంగల చిన్నారావు గండి రాజేశ్వరీ జ్యోతిష్ రత్నం సత్యనారాయణ లంబా శ్రీను రాజు మొదలగు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# వేడుకగా శ్రీ సత్యదేవుని ప్రాకార సేవ



అన్నవరం (విజయభాను న్యూస్) : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో శనివారం సందర్భంగా శ్రీ సత్యదేవుని ప్రాకార సేవ వేడుకగా నిర్వహించారు.ముందుగా శ్రీ స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను వివిధ రకముల సుగంధ భరితమైన పుష్పములతో అలంకరించి తిరుచ్చి వాహనంపై ఆశీనులు గావించి వేదపండితుల మంత్రోచ్ఛరణ, మంగళ, వాయిద్యాల నడుమ తూర్పు రాజగోపురం చుట్టూ ముమ్మారు ప్రదక్షిణ గావించారు.ఈ కార్యక్రమంలో వేదపండితులు, అర్చకులు మరియు దేవస్థానం అధికారులు, సిబ్బంది,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జెజెఎమ్ పనులును పరిశీలించిన అధికారులు



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండలం మడకపాలెం, బాపడిపాలెం, పరవాడ గ్రామాలలో జెజెఎమ్ జల జీవన్ మిషన్ పనులను శుక్రవారం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.వి.వి. నాగేశ్వర్ రావు డిఇఇ పి. విజయలక్ష్మి పరిశీలించారు.ఇంటిఇంటి కొళాయి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలాని సూచించారు. పనులు త్వరత గతంగా పూర్తి చేయాలానీ అదేశించారు. ఈ కార్యక్రమంలో పరవాడ అర్ డబ్లూయస్ ఎఇ షణ్ముఖ తథితర్లు పాల్గోన్నారు.

### ఏపీ రాష్ట్ర ఆహార కమీషన్ సభ్యులను కలిసిన నమ్మి లక్ష్మణ్

భీమునిపట్నం : విజయభాను న్యూస్ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులుగా నియ మితులైన బి. కాంతారావు ని విజయవాడ ఆహార కమిషన్ ఆఫీసులో మర్యాద పూర్వ కంగా కలిసి అభినందనలు తెలిపినట్లు విశాఖ విద్యార్థి విభాగం నాయకులు నమ్మి లక్ష్మణ్ యాదవ్ తెలిపారు.

# భీంపోలు పంచాయతీలో భూముల మ్యూటేషన్ పై అవగాహన సదస్సు



అనంతగిరి (విజయభాను న్యూస్) : అనంతగిరి మండలం తాహసిల్దార్ ఆదేశాల మేరకు భీంపోలు పంచాయతీలో భూముల మ్యూటేషన్ పై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో భీంపోలు ఎమ్పీటీసీ సిరగం అశోక్ కుమార్ మాట్లాడుతూ తాత తండ్రులు పేరిట ఉన్న భూములు మార్చు కోవడం ద్వారా ప్రభుత్వ నుంచి వచ్చే పథకాలు రైతు భరోసా పధకం, ప్రభుత్వం పథకాలు అందుతాయని, ముఖ్యంగా ప్రతిఒక్కరూ పాతపట్టాదారు పుస్తకాలు ఉన్నా మ్యుటేషన్ చేసుకొని డిజిటల్ పట్టాదారు పాసుపుస్తకాలు తీసుకోవాలని,ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మామిడి అప్పలకొండ మాట్లాడుతూ మ్యుటేషన్ చేసేటప్పుడు డి,ఫారం భూములు జిరాయతీగా చూపించి అమ్మేస్తున్నారని కనుక ఇటువంటి తప్పులు జరగకుండా రెవిన్యూ అధికారులు జాగ్రత్తవహించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో వార్డ్ నెంబర్ గలవరి అప్పన్న మాజీ సర్పంచ్ జన్ని చిన్నయ్య సచివాలయం సిబ్బంది వీఆర్ఓ నంద , మహిళా పోలీస్ వాలంటీర్ రైతు లు అప్పారావు అశోక్ లక్ష్మణ్, సింహాచలం, కన్నయ్య, అప్పన్న, పెంటయ్య, లక్ష్మి, సన్యాసిరావు, రాజ్ కుమార్, వీరమల్లశ్రీనువాసరావు, ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## పండిట్ నెహ్రూ జీవీఎంసీ హై స్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయి కి ఎంపిక



భీమునిపట్నం ( విజయభాను న్యూస్) : స్థానిక పండిట్ నెహ్రూ జీవీఎంసీ హై స్కూల్ లో జరుగుతున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ గేమ్స్ కాంపిటీషన్ లో వై సాయిచంద్ పదవ తరగతి విద్యార్థి వాలీబాల్లో జిల్లా టీం కి అలాగే కే ధనుష్ తొమ్మి దవ తరగతి విద్యార్థి రన్నింగ్ రేస్ లో 400 మీటర్లు 800 మీటర్లు పరుగు పందెంలో జిల్లా స్థాయి కి ఎంపిక య్యారు ఈ విద్యార్థులను ప్రధానోపాధ్యాయిని తిరుమల శ్రీదేవి ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

# 35వ వార్డులో 13మంది వాలంటీర్లను ఎంపిక చేసి నియామక పత్రాలు అందజేసిన వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కర్‌రావు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విశాఖ దక్షిణ నియోజక వర్గం 35ంవార్డు పరిధిలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి మానస పుత్రిక సచివాలయం వ్యవస్థ 75 సంవత్సరాలు గాంధీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం గ్రామ సచివాలయం వ్యవస్థ రావాలని ఎంతో మంది ముఖ్యమంత్రి కానీ ఏ ముఖ్యమంత్రి చేయలేని పని మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గాంధీ కళలను సహకారం చేస్తూ ఆయన ఆలోచన వార్డ్ వాలంటరీ సచివాలయం వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి సేవను ప్రజలకు ఉచితంగా అందించేందుకు వాలంటీర్ని ఏర్పాటు చేసిన ఘనత మన రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డికి దక్కింది.

శనివారం 35 వ వార్డు పరిధిలో నూతనంగా 13 మందిని ఎంపిక చేసి వారందరికీ నియామక పత్రాలు మన పేదల పక్షపాతి ప్రజా ప్రతినిధి 35వ వార్డు వైసిపి కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు చేతుల మీదుగా వారందరికీ కూడా నియామక పత్రం అందించడం జరిగింది. ప్రజలందరికీ కూడా జగన్మోహన్ రెడ్డి పారదర్శక పరిపాలనను ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడం, అందరూ ముందు ఉండాలని విల్లురి భాస్కర్ భాస్కరరావు తెలిపారు.

# ఊర చెరువు వద్ద రైతున్నలు ఆందోళన

### మహాప్రభో రాంకీ కాలుష్యం నుండి కాపాడండి - సిఐటియు



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండల కేంద్రంలో పెద్ద చెరువు ,ఊర చెరువు రాంకీ కాలుష్యం నుండి రక్షించాలని సిఐటియు ఆధ్వర్యంలో శనివారం ఊర చెరువు వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి గని శెట్టి సత్యనారాయణ, రైతు సంఘం నాయకులు బి. గోపి మాట్లాడుతూ రాంకీ కాలుష్యం వల్ల వ్యవసాయం పూర్తిగా నాశనం అవుతుందని రైతులు దివాలా తీసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాంకీ వ్యర్థ రసాయనాలు చెరువుల్లోకి నిత్యం వదిలేస్తున్న పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అన్నారు, గతంలో పెద్ద చెరువులో చేపలు చనిపోయినప్పుడు రాంకీ యాజమాన్యం , ప్రభుత్వం పెద్దలు కలిసి రైతులకు అనేక వాగ్దానాలు చేశారని ఆ వాగ్దానాలు ఏమయ్యాయని ప్రశ్నించారు .సుందరీ కరణ, ఫార్మా వ్యర్థ రసాయనాలు రాకుండా ప్రతిష్టమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని, బోటు షికారి ఏర్పాటుకు చెరువులను తయారు చేస్తామని ఇచ్చిన హామీలను గాలికి వదిలేసారని ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోయిన చేపలకు పరిహారం చెల్లించడంతో పాటు పూర్తి స్థాయిలో చెరువులో నీటిని చెరువుల్లో నీటిని శుద్ధి చేయడానికి కెమికల్ ఉపయోగించి చేస్తామని హామీ ఇచ్చారని ఈ హామీలు ఏమైనా అన్నారు. రాంకీ యాజమాన్యం ప్రభుత్వాల నిర్లక్ష్యం వలన రైతులు గ్రామాల్లో ప్రజలు ఫార్మా కాలుష్యం కూరల్లో చిక్కుకొని తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారని అన్నారు. వెంటనే రాంకీ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫార్మా వ్యర్థ రసాయనాలు చెరువుల్లోకి నిత్యం వదిలేస్తున్న పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు.

చనిపోయిన చేపలు కి నష్టం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. గతంలో కూడ పెద్ద చెరువులో చేపలు చనిపోయాయని ఆయన అన్నారు.

వెంటనే రాంకీ సంస్థ ఎండీ సీఈవో ని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్య క్రమం లో సి ఐ టి యు నాయు కులు పీ. చి రంజీ, పైల అప్పారావు. తదితరులు పాల్గొన్నారు.

# కొమరం భీమ్ కు ఘన నివాళులర్పించిన పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి




అల్లూరిజిల్లా. విజయభాను. పాడేరు.గిరిజన ఉద్యమ నాయకుడు కొమరం భీమ్ జయంతి సందర్భంగా పాడేరు శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి. ఘనంగా నివాళులర్పించారు. పాడేరులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యా లయంలో కొమరం భీమ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా గిరిజనులకు ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గోండు తెగకు చెందిన కొమరం భీమ్ నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా గొరిల్లా శైలిలో పోరాడారని కొనియాడారు. అటవి జాతుల జీవనోపాధికి దెబ్బతీసే అన్ని రకాల నిజాం అధికారాలను తోసుకొచ్చాడని అతను నిజాం నవాబ్ సైనికు లకు వ్యతిరేకంగా ఆయుధాలు చేతబట్టారని పేర్కొన్నారు.

పశువుల కాపరులకు విధించిన సుంకానికి వ్యతిరేకంగా తమ భూమిపై తమదే అధికారం అని "భూమి- అడవి- నీరు మాదే" అనే నినాదంతో ఉద్యమించి వీరమరణం పొందిన పోరాట యోధుడని ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి గారి గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ సొనరి రత్నకుమారి, సర్పంచ్ రాంబాబు, ఎంపీటీసీలు చిట్టెమ్మ, నరసింహమూర్తి, లకే రామకృష్ణా పాత్రుడు, సీనియర్ నాయకులు రమణ మూర్తి, ఎంపిటిసి విజయలక్ష్మి , బొంజు బాబు, కన్నా పాత్రుడు, మంగ్లన దొర, బసవన్న దొర,కొడసుశీల, దశమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మనోభావాలను ప్రభుత్వాలు గౌరవించాలి

**- విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ సమావేశంలో తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి రామ్**

**- రాష్ట్రవ్యాప్తంగా 25 పార్లమెంటు నియోజకవర్గాలలో సింహ ఘర్జన సదస్సులు ఏర్పాటు చేస్తాం**

విశాఖపట్నం(విజయభాను న్యూస్) : ప్రజల మనోభావాలకు అనుగుణంగా ప్రభుత్వాలు పనిచేయాల్సిన అవసరం ఉందని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. నగరంలోని దసపల్లా హెూటల్ లో ఏర్పాటు చేసిన విశాఖపట్నం పార్లమెంటరీ నియోజకవర్గ సింహ గర్జన సదస్సు లో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం మూడు రాజధానులు అంటూ ముందుకు వెళుతోందన్నారు. మరోవైపు కొన్ని వర్గాల నుంచి రాష్ట్ర ఏకైక రాజధాని అమరావతి కొనసాగాలని వాదన బలంగా వినిపిస్తోందన్నారు. ఈ పరిస్థితులలో ప్రజల అభీష్టాన్ని తెలుసుకునే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు వెళితేనే మేలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఒకవేళ మూడు రాజధానులకు అనుకూలంగా ప్రజల తీర్పు వెలువడితే తెలుగుదేశం, జనసేన పార్టీలు నోరు మూసుకు కూర్చోవాలన్నారు. తను ఏ పార్టీకీ అనుకూలం కాదని రామ్ వ్యాఖ్యానించారు.



# గిరిజన స్వయంపాలన సాధనే గిరిజన అభివృద్ధికి గీట్టు రాయి

స్వయం పాలన స్ఫూర్తి ప్రదాతలకు ఘనమైన నివాళులు..



అల్లూరిజిల్లా. విజయభాను. పాడేరు.కొమరం భీమ్ ఎస్ఆర్ శంకరన్ స్ఫూర్తితో గిరిజన హక్కులు చట్టాల ఉల్లంఘన పై ఉద్యమం చేయాలని గిరిజనులకు గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి అప్పలనరస అన్నారు.ఐటిడిఏ కాఫీ హౌస్ లో గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కొమరం భీమ్ ఎస్ ఆర్ శంకరన్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ బ్రిటిష్ నైజం ప్రభుత్వానికి వ్యతిరేకంగా విరోచితమైన పోరాటం నిర్వహించి గిరిజన ప్రజానీకానికి స్వయంపాలన కావాలని నినదించిన గొప్ప వ్యక్తి కొమరం భీమ్. ఇటువంటి నాయకులు ఆదివాసులకు స్ఫూర్తి ప్రదాత అన్నారు. గిరిజనులకు స్వయం పాలన కావాలని ఆకాంక్షించిన ఉద్యమ నేత అన్నారు. ఆదివాసి ప్రాంతంలో కార్పొరేట్ మైనింగ్ కంపెనీల పెత్తనం రోజు రోజుకీ పెంచడం కోసం మోడీ జగన్ ప్రభుత్వం విచ్చలవిడిగా గిరిజన హక్కులు చట్టాలు ఉల్లంఘించి సహజ సంపదను దోచిపెడు తున్నాయి. ఈశాన్య రాష్ట్రంలో ముఖ్యంగా త్రిపుర రాష్ట్ర లో గిరిజన స్వయం పాలన కౌన్సిల్ ఏర్పాటులో కీలకమైన రూల్స్ రెగ్యులేషన్ రూపొందించడంలో నాటి ఐఏఎస్ ఆఫీసర్ ఎస్సార్ శంకరన్న గారు చాలా గొప్ప కృషి చేశారని అన్నారు. ఆరో షెడ్యూల్ ఒక్క స్ఫూర్తితో ఆదివాసుల హక్కులు చట్టాలు రక్షణకు పరిపాలన అభివృద్ధికి పనిచేశారు.నేటి ఐఏఎస్ ఆఫీసర్లు చిత్తశుద్ధి కొరవడి గిరిజన వ్యతిరేకులుగా మారుతున్నారని ప్రభుత్వానికి భజన చేయడం తప్ప మరో డ్యూటీ లేదని అన్నారు.

# నిద్రలేమి సమస్యను నివారించే.. హెల్తీ బెడ్ టైమ్ డ్రింక్స్



**రాత్రుళ్ళు** నిద్రించడానికి సమస్యగా ఉందా? అలాంటి వారికోసం నిద్రలేమి సమస్యకు పరిష్కారం ఉంది. నిద్రలేమి సమస్యను నయం చేసుకోవడానికి వివిధ రకాల మందులు, వంటింటి చిట్కాలు, ఆయుర్వేద ట్రీట్మెంట్స్ మరియు ట్రిక్స్ తో ఇప్పటికి విసిగెత్తిపోయారా? అయితే ఇవన్నీ కాకుండా కొన్ని బెవరేజెస్ (పానీయాలను )మీరు ఎప్పుడైనా ట్రై చేశారా? ఈ పానియాలు మీరు రాత్రుల్లో త్రాగడం వల్ల గాఢంగా మరియు పీస్ ఫుల్ గా నిద్రించేలా చేస్తాయి. నిద్రకు ఉపక్రమింపచేసే 13 ఆశ్చర్యకరమైన ఆహారాలు రీసెంట్ గా జరిగిన ఒక పరిశోధన ప్రకారం రాత్రి సమయాల్లో 8 రకాల పానీయాలు నిద్ర బాగా పట్టేందుకు ఉపయోగపడు తాయని కనుగొన్నారు . ఈ ఎఫెక్టివ్ డ్రింక్స్ మీరు గాఢంగా నిద్రపోయేలా చేయడం మాత్రమే కాదు, మరుసటి రోజు మీరు మరింత ఉత్సహాం, ఆరోగ్యంగా.. అందంగా కనబడేలా చేస్తాయి. వార్మ్ టీ, హెర్బల్ టీ , చాక్లెట్ టీ మరియు మరికొన్ని పానీయాల లిస్ట్ ను మీకోసం..మీరు ప్రయత్నించడం కోసం ఉన్నాయి. వీటిని ప్రయత్నించి మంచి నిద్రను పొందండి. ఇటు అనారోగ్యాన్ని... అటు నిద్రాభంగి మను కలిగించే 10 ఆహారాలు.. బాగా నిద్రపట్టాలంటే కాఫీకి దూరంగా ఉండాలి. ఇది మిమ్మల్ని మేల్కొనేలా చేస్తుంది. మరియు రాత్రుల్లో తీసుకొనే పానియాల్లో షుగర్ చేర్చకుండా తీసుకోవడం వల్ల మరింత యాక్టివ్ గా పనిచేస్తాయి.

మంచిగా నిద్రపట్టేలా చేస్తాయి. మరి 8 బెస్ట్ బెడ్ టైమ్ బెవరేజెస్ ఏంటో ఒక సారి ఈ క్రింది లిస్ట్ ద్వారా తెలుసుకుందాం. మంచి నిద్రతో మన ఆరోగ్యాన్ని కాపాడుకుందాం...

**హాట్ చాక్లెట్:** పాలలో హాట్ చాక్లెట్ సిరఫ్ ను మిక్స్ చేసి త్రాగడం వల్ల పొట్ట నిండుగా ఉన్న అనుభూతి కలిగిస్తుంది మరియు నరాలను విశ్రాంతి పరుస్తుంది.

**మింట్ టీ:** కొద్దిగా నిమ్మరంస మిక్స్ చేసి పుదీనా టీని త్రాగడం వల్ల చిన్న పిల్లలు నిద్రపోయినంత గాఢంగా మీరు నిద్రపోతారు. మీరు నిద్రించడానికి ఒక గంట ముందు ఈ టీని ప్రయత్నించండి.

**చామంతి టీ:** చమోమెలీ టి స్మూతింగ్ బెవరేజ్. రాత్రి పడుకొనే ముందు ఒక గంట ముందుగా త్రాగాలి. ఈ టీ త్రాగడం వల్ల నరాలను విశ్రాంతి పరుస్తుంది మరియు ఒత్తిడి తగ్గిస్తుంది.

**కోక్:** చాలా మంది ఎక్కువగా ఇష్టపడే మరో బెవరేజ్ హాట్ కోక్. నిద్రలేమితో బాధపడే వారు వేడిగా ఉండే కోక్ త్రాగితో స్మూత్‌గా నిద్రపట్టే స్తుంది. దీన్ని మీ డైలీ హ్యాబిట్ గా మార్చుకోవాలి.

**గోరువెచ్చని పాలు:** నిద్రలేమితో బాధపడుతు న్నట్లైతే మీరు ఒక గ్లాసు గోరువెచ్చని పాలలో ఒక స్పూన్ హనీ మిక్స్ చేసి నిద్రించడానికి ఒక గంట ముందు త్రాగితే మంచి నిద్రపడు తుంది.

**బాదం మిల్క్:** బాదం మిల్క్ లో విటమిన్ ఇ పుష్కలంగా ఉండటం వల్ల, బాదం పౌడర్ ను గోరువెచ్చని పాలలో మిక్స్ చేసి రాత్రి నిద్రించ డానికి ముందు త్రాగాలి.

**హనీ మిల్క్:** ఒక గ్లాసు గోరువెచ్చని పాలలో ఒక టేబుల్ స్పూన్ తేనె మిక్స్ చేసి త్రాగడం వల్ల వెంటనే నిద్ర పట్టేస్తుంది.

**అల్లం టీ:** వేడి వేడి జింజర్ టీ త్రాగడం వల్ల జీర్ణక్రియ మెరుగవుతుంది. పొట్ట లైనింగ్ కూల్ గా ఉంటుంది. గుడ్ నైట్ రెస్ట్ పొందుతారు.





# ప్రేగు క్యాన్సర్ రాకుండా ఉండాలంటే ఈ ఆహారాలు తినడం తప్పనిసరి



పెద్ద ప్రేగును ప్రక్షాళన (శుభ్రం) చేసుకోవడం చాలా ముఖ్యం. ఇది చర్మానికి కూడా మేలు చేస్తుంది. పెద్దప్రేగు శుభ్రపడటం వల్ల శరీరంలోని మలినాలు మరియు విషాలు శరీరం నుండి బయటకు స్రవించ బడుతుంది. దాంతో డిటాక్సిఫికేషన్ వల్ల చర్మం అందం పెరుగుతుంది. పెద్దప్రేగు సరిగా పనిచేయ నట్లైతే మీరు మలబద్ధకం మరియు జీర్ణ మరియు పొట్టకు సంబంధించిన రోగాల భారీన పడేలా చేస్తుంది. కాబట్టి పెద్దపేగు సక్రమంగా పనిచేయా లన్నా.. మలబద్దకం మరియు జీర్ణ సమస్యలను నివారించాలన్నా ఫైబర్ రిచ్ ఫుడ్స్ బాగా సహాయపడు తాయి. వీటితో పాటు కొన్ని కోలన్ క్లీనింగ్ రిచ్ ఫుడ్స్ ను మీ రెగ్యులర్ డైట్ లో చేర్చుకోవాలి. పెద్ద పేగులో వచ్చే మలబద్దకం వంటి చాలా సాధారణ సవుస్యలను మంచి ఆహారంతోనే నివారించవచ్చు. పురుషుల్లో లైంగిక సామర్థ్యంను పెంచే ఆహారాలు అంతేకాదు... ఇదే ఆహారంతో పెద్ద పేగుకు వచ్చే తీవ్రమైన సవుస్య అయిన క్యాన్సర్ లాంటి వాటినీ సవుర్థంగా నివారించవచ్చు. పెద్దపేగులో జీర్ణమైన ఆహారం తేలిగ్గా ముందుకు కదిలేందుకు ఉపయోగపడేది ఈ పీచు పదార్థాలే. పొట్టుతో ఉండే గోధుమ, ఓట్స్, మొక్క జొన్న, జొన్న, సజ్జ, రాగి వంటి తృణధాన్యాల్లో, రాజ్మా, శనగలు, పెసలు, సోయాబీన్ వంటి పప్పుధాన్యాల్లో (పల్సెస్), తొక్కతో పాటే తినదగ్గ తాజా పళ్లు, తాజా కూరగాయుల్లో ఈ పీచుపదార్థాలు ఎక్కువ. పెద్ద ప్రేగు, జీర్ణాశయంను శుభ్రం చేసే 10 ఉత్తమ హోం రెమెడీస్ వీటితో పాటు కొన్ని కోలన్ క్లీనింగ్ రిచ్ ఫుడ్స్ ను మీ రెగ్యులర్ డైట్ లో చేర్చుకోవాలి.ఈ ఫుడ్స్ తో పాటు కొన్ని హోం రెమెడీస్ కూడా అనుసరించాలి. కోలన్ శుభ్రపరచడం వల్ల చిన్న ప్రేగులో ఆరోగ్యకర మైన బ్యాక్టీరియాను ప్రోత్సహిస్తుంది . ఇది ఎనర్జీ ని అందిస్తుంది. కాబట్టి కోలన్ శుభ్రపరచాలనుకుంటే, డాక్టర్ ను సంప్రదించాలి. అంతకు ముందుగా మనం తినాల్సిన హెల్తీ కోలన్ క్లెన్సింగ్ ఫుడ్స్ ...**గార్లిక్:** వెల్లుల్లి వాసన అంటే పడనివారు చాలా మందే ఉండవచ్చు. అయితే గుండె ఆరోగ్యాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది, అంతే కాదు పెద్దప్రేగు ను శుభ్రపరచేటటువంటి ఆహారాల్లో ఇది ఒకటి. **తృణధాన్యాలు:** వీటిలో లోక్యాలరీస్, లో కొలెస్ట్రా ల్ కలిగి మరియు సులభంగా జీర్ణ అవ్వడానికి సహా యపడే ఫైబర్ పుష్కలంగా ఉంటుంది.

**గ్రీన్ టీ:** లివర్ ను డిటాక్స్ చేస్తుంది. కాబట్టి గ్రీన్ టీ ని తప్పని సరిగా త్రాగాలి. గ్రీన్ టీ బరువు తగ్గడానికి కూడా బాగా సహాయపడుతుంది.

**గ్రీన్ లీఫీ వెజిటేబుల్స్:** గ్రీన్ లీఫీ వెజిటేబుల్స్ ఆకుకూరలు కోలన్ (పెద్ద ప్రేగును)శుభ్రం చేయడానికి చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. (జీర్ణ కోశాన్ని) శుభ్రంగా ఉంచడానికి సహాయ పడతుంది. **నిమ్మరసం:** సిట్రస్ పండ్లు, ముఖ్యంగా నిమ్మ కోలన్ (పెద్ద ప్రేగును)శుభ్రం చేయడానికి చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. ప్రతి రోజూ ఉదయం ఒక గ్లాసు లెమన్ జ్యూస్ త్రాగడం వల్ల శరీరాన్ని డిటాక్స్ చేసి మరియు శుభ్రపరుస్తుంది. శరీరంలోని మలినాలను తొలగిస్తుంది.

**ఫ్లాక్స్ సీడ్స్:** ఫ్లాక్సీడ్స్ ల ఓమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ యాంటీఆక్సిడెంట్స్ మరియు నేచురల్ ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల వీటిని రెగ్యులర్ డైట్ లో చేర్చుకోవడం ఒక ఉత్తమ మార్గం. ఫ్లాక్ సీడ్స్ నీటిని గ్రహించి కోలన్ ను విస్తృతపరుస్తుంది. దాంతో టాక్సిన్ మరియు మ్యూకస్‌ను శరీరం నుండి బయటకు నెట్టేస్తుంది. దాంతో పాటు, క్యాన్సర్, గుండె జబ్బులను మరియు డయాబెటిస్ ను నివారిస్తుంది. **అవొకాడో:** అవొకాడోలో కూడా ఓమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ అధికం. ఇవి కోలన్ ను శుభ్రం చేస్తుంది. మరియు జీర్ణ సమస్యలను నిరోధిస్తుంది.

ఓమేగా 3 ఫ్యాటీ ఆయిల్స్ పెద్ద ప్రేగు గోడకు ఒక లూబ్రికెంట్ వలే పనిచేస్తుంది. అన్ని ఆహారపు అణువులను మరియు వ్యర్థాలను మరియు విషాలను బయటకు విసర్జింపబడుతుంది.

# కూర్మనాథ వేణుగోపాల స్వామి చరిత్ర

*పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడు మండలంలోని పెదకాపవరం అనే గ్రామంలో నెలకొన్ని శ్రీ కూర్మనాథ వేణుగోపాలస్వామి వారి రూపం వెనుక కొంత చరిత్ర ఉంది.. అది తెలిస్తేగాని ఈ స్వామి రహస్యం ఏంటో తెలియదు. 16వ శతాబ్ధంలో ఆనాటి పాలకులు సస్యసంపన్నమైన పెదకపవరంలో శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయాన్ని నిర్మించారు. దాదాపు రెండువందల సంవత్సరాలు ఆ వంశంవారే ధర్మకర్తలుగా వ్యవహరించి స్వామికి సకలభోగాలు జరిపిస్తూవచ్చారు.*

*18వ శతాబ్ధం చివరి రోజుల్లో ఆలయ ధర్మకర్తగా కతారి శేషన్న వ్యవహరించారు. వారు స్వామికి పరమభక్తులు, ఒక శుభరాత్రివేళ శ్రీ వేణుగోపాలస్వామి శేషన్నకు కలలో కన్పించారు. స్వామివారి దివ్యమంగళరూపం క్రమంగా కూర్మావతారాన్ని సంతరించుకుంది. శేషన్నకు కొన్ని సూచనలు చేశారు. నిద్రలేచిన శేషన్న తన స్వప్న వృత్తాంతాన్ని గ్రామస్థులందరికీ చెప్పారు. ఆరోజు మధ్యాహ్నం అందరూ ఒక్కటిగా చేరి భగవన్నామ సంకీర్తన ప్రారంభించారు. అందరూ గొంతెత్తి కీర్తించే సమయంలో ఒక గరుడపక్షి ఆకాశంలో కనిపించింది. భక్తులందరూ లేచి మేళతాళాలతో ఆ పక్షిని అనుసరించి, ఒక అరమైలు దూరం వెళ్లాక ఒక మట్టిదిబ్బ మీద గరుడపక్షి వాలింది. అందరూ ఆ ప్రదేశాన్ని తవ్వారు. అందులో శేషన్నకు స్వప్నంలో దర్శనమిచ్చిన శ్రీ కూర్మరూపం కనిపించింది. వారి ఆనందానికి అవధులు లేవు.*

*ఆ విధంగా ప్రతిష్టించబడిన శ్రీ కూర్మనాథ వేణుగోపాలస్వామి రూపం మరెక్కడా కనిపించదు. ఆనాటి ఉయ్యూరు ఎస్టేట్ జమీందారులు 50 ఎకరాల ఈనాము స్వామికి దానమిచ్చారు. అప్పటి నుంచి స్వామివారికి నిత్యోత్సవ పక్షోత్సవాదులైన వేడుకలు మహావైభవంగా జరుగుతున్నాయి.*

*నవవిధ భక్తుల్లో దర్శనభక్తిని కోరుకునే భక్తులు ఈ స్వామి దివ్యమంగళరూపాన్ని చూసి ధన్యులవ్వాల్సిందే.*

# తలకు మసాజ్ వల్ల.. అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు

**హెడ్ మసాజ్:** తలకు మసాజ్ చేసుకోవడం లేదా చేయించుకోవడం వల్ల నేచురల్ గా విశ్రాంతి పొంద వచ్చు. మానసికంగా మరియు శారీరకంగా విశ్రాంతి పొందవచ్చు. తలకు మసాజ్ చేయించుకోవడం వల్ల మనస్సు మరియు శరీరం చాలా తేలికపడుతుంది. ఎక్కువ పనిచేసేవారు, ఉద్యోగులు పనిఒత్తిడితో ఒత్తిడి ఎక్కువైనప్పుడు తప్పనిసరిగా వారంలో ఒకసారి తలకు మసాజ్ చేయించుకోవడం మంచిదని నిపు ణులు చెబుతున్నారు. తలకు మసాజ్ చేయించు కోవడం వల్ల ఒత్తిడి నుండి ఉపశమనం కలిగిస్తుంది, తలలో రక్తప్రసరణ మెరుగుపరుస్తుంది, బ్లడ్ ప్రెజర్ తగ్గిస్తుంది. ముఖ్యంగా జీవకణాలను మరియు నరా లను విశ్రాంతి పరుస్తుంది. =జూ్యా మీా=జు: పొట్ట ఉదర భాగంలో మసాజ్ చేయడం వల్ల పొందే ఆరోగ్య ప్రయోజనాలు తలకు మసాజ్ చేయించుకోవడానికి స్పా లేదా సలూన్స్ కు వెళ్ళడం మంచిది. ఇంట్లో కూడా చేసుకోవచ్చు. అలా చేసుకోవడానికి చాలా సింపుల్ అండ్ ఈజీ టిప్స్ ఉన్నాయి ... 4-5 టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనెను వేడి చేయాలి. గోరువెచ్చగా ఉన్నప్పుడు, అందులో చేతి వేళ్ళు నూనెలో డిప్ చేసి తలకు పట్టించి మసాజ్ చేసుకోవాలి. లేదా గోరువెచ్చని నూనెలో కొద్దిగా కాటన్ బాల్ డిప్ చేసి తలకు మసాజ్ చేసుకోవాలి. బాడీ మసాజ్ వల్ల పొందే ఉత్తమ ఆరోగ్య ప్రయోజనాలు ఒత్తిడి లేదా తలలో ప్రెజర్ పాయింట్స్ వద్ద కొద్దిగా ప్రెస్ చేస్తూ సర్క్యులార్ మోషన్ లో మసాజ్ చేసుకోవడం మంచిది 5-10మసాజ్ చేసి, తర్వాత రెండు నిముషాలు విరామం తర్వాత తిరిగి తలకు మసాజ్ చేయాలి. తలకు మసాజ్ చేయడం వల్ల పొందే కొన్ని హెల్త్ బెనిఫిట్స్ ఈ క్రింది విధంగా...

**మైగ్రేన్ తలనొప్పిని నివారిస్తుంది:** తలకు డీప్ గా హాట్ ఆయిల్ మసాజ్ చేసుకోవడం ల్ల మైగ్రేన్ సమస్యలను నివారిస్తుంది. రెండు వేళ్ళతో మసాజ్ చేయడం వల్ల తలనొప్పి తగ్గిస్తుంది. నూనె గోరువెచ్చగా ఉన్నప్పుడు ఉపయోగించాలని గుర్తుంచుకోవాలి.


**తలనొప్పి తగ్గిస్తుంది:** కొన్ని నేచురల్ రెమెడీస్ వల్లనే తలనొప్పిని తగ్గించుకోవచ్చు. అయితే తరచూ ఇబ్బంది పెట్టే తలనొప్పిని హెడ్ మాసాజ్ వల్ల మాత్రమే సాధ్యం అవుతుంది. హెడ్ మసాజ్ కు కొన్ని ప్రత్యేకమైన నూనెలో ఉపయోగించడం ల్ల కూడా నొప్పి తగ్గించడంతో పాటు, మనస్సు ఉపశమనం కలిగిస్తుంది.

**వెన్నునొప్పి నివారిస్తుంది:** హెడ్ మాసాజ్ వల్ల మెడ మరియు బ్యాక్ మజిల్స్ రిలాక్స్ అవుతాయి. దాని వల్ల నొప్పి నివారించబడుతుంది. వెన్ను నొప్పి తగ్గించు కోవడానికి. సలూన్ కు వెళ్ళడం మంచిది.

**నిద్రలేమిని నివారిస్తుంది:** రెస్ట్ లెస్ నైట్స్, లేదా నిద్రలేమి సమస్యలకు హెడ్ మసాజ్ చెక్ పెడుతుంది. గోరువెచ్చని నూనెతో సున్నితమైన హెడ్ మసాజ్ చేసుకోవడం వల్ల మంచిగా నిద్రపట్టడానికి సహాయ పడుతుంది. **బ్లడ్ సర్క్యులేషన్ పెంచుతుంది:** ఆయిల్స్ తోటి తలకు మసాజ్ చేయడం వల్ల రక్తప్రసరణ నరాలకు మెరుగ్గా ప్రవహిస్తుంది. దాంతో శరీరంలో కండరాలు రిలాక్స్ అవుతాయి. మరియు స్ట్రోక్ ను నివారించు కోవచ్చు. మనస్సు తేలికపడుతుంది.


**ఏకాగ్రత మెరుగుపడుతుంది:** పిల్లలు చదువులో ఏకాగ్రత లేనప్పుడు, వారికి సున్నితమైన ఆయిల్ హెడ్ మసాజ్ ఎందుకు ఇవ్వకూడదు. ఇది వారి మూడ్ ను మార్చుతుంది. చదువు మీద, ఆటల మీద ఏకాగ్రత పెరుగుతుంది.

**ఒత్తిడి తగ్గిస్తుంది:** తలకు గోరువెచ్చని నూనెతో మసాజ్ చేయడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. తలకు చేతి వేళ్ళు ఒత్తుకుంటూ



మసాజ్ చేసుకోవడం వల్ల మైండ్ రిలాక్స్ అవుతుంది. ఇది హైటెన్సన్ తగ్గిస్తుంది.

**శరీరంను పునరుజ్జీవింపచేస్తుంది:** తలకు మసాజ్ చేసుకోవడం వల్ల మొత్తం శరీరం యొక్క ఆరోగ్యాన్ని మరియు మనస్సును విశ్రాంతి పరుస్తుంది.దాంతో శరీరంను పునరుజ్జీవింపచేయడానికి సహాయపడు తుంది.



# ఎడమవైపు తిరిగి పడుకోవడం వల్ల ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలు

**మనం** నిద్రించే తీరు మన జీవితంలో ఆనందాన్ని నిర్దేశిస్తుందంటున్నారు తాజా పరిశోధకులు. కుడి వైపు కన్నా ఎడమవైపు ఒత్తిగిలి నిద్రించే వారికి మానసిక ప్రశాంతత ఎక్కువగా ఉంటుందని, వారి జీవితం ఆనందమయంగా ఉంటుందని ఆ సర్వేలో తేలింది. ఎడమవైపు తిరిగి పడుకునే వారు రాత్రుళ్లు సాధారణంగా నిద్రలేవరట. వారికి చక్కని గాఢనిద్ర పడుతుందని ఆ సర్వే నివేదిక చెబుతోంది. కుడి వైపు తిరిగి పడుకునే వారి వదనం కళావిహీనంగా ఉంటుంది. అదే ఎడమవైపు పడుకునే వారి ముఖం ప్రకాశవంతంగా ఉంటుందట.

కుడివైపు పడుకునే వారు ఉదయం నిద్రలేవడంతోనే చికాకుగా ఉంటారట. అలాగే ఆఫీసులో కూడా వారు అశాంతిగా ఉండి ఉద్యోగంపై దృష్టిని నిమగ్నం చేయలేరట. అయితే ఎడమవైపు పడుకునే వారు ఆఫీసులో సంతోషంగా పనిచేస్తారు కాని కుడివైపు వారే బాగా గడిస్తారని ఈ సర్వే తేల్చింది. అలాగే కుడివైపు పడుకునేవారికి ఉద్యోగ జీవితం నచ్చదట.

కాని ఎడమవైపు నిద్రించే వారు తాము చేస్తున్న ఉద్యోగాన్ని ప్రేమిస్తారట. ఎడమ పక్క తిరికి పడుకునే వారు ఎంతటి గడ్డు పరిస్థితిలో అయినా నిబ్బరంగా ఉంటారట.

అదే కుడివైపు పడుకునే వారు ఏ చిన్న కష్టం వచ్చినా కలవరపాటుకు గురై మానసికంగా కుంగిపోతారట. ఎడమవైపు పడుకునే వారు ఎప్పుడు ఉల్లాసంగా ఉండటమే కాక ఆశావాద దృక్పథంతో జివిస్తారట.

రాత్రుల్లో ఖచ్చితంగా 8 గంటలు నిద్రపోవడానికి గల కారణాలు ఎడమ వైపు తిరిగి పడుకొనే వారు అనేక వ్యాధులను నివారించుకొనే శక్తి కలిగి ఉంటారు. ముఖ్యంగా, గుండె సంబంధిత సమస్యలు, అలసట, బౌల్ మూమెంట్, మరిన్ని ఇతర సమస్యలను కలిగి ఉంటారు. కాబట్టి, మీ శరీరానికి విశ్రాంతి, మనస్సుతి కలిగి ఉండుటకు ఎడమవైపు తిరిగి పడుకోవడం చాలా ముఖ్యం. ఈ ఆర్టికల్ చదివిన తర్వాత ఎడమైపు తిరిగి నిద్రించడం ఎంత అవసరం, ముఖ్యమో మీరు గుర్తిస్తారు. ఎడమవైపు కాకుండా మరే ఇతర భంగిమలో పడుకొన్నా అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవల్సి వస్తుంది.

నిద్ర గురించి మీకు తెలియని 12 వాస్తవాలు కుడివైపు తిరిగి పడుకోవడం వల్ల శరీరంలో టాక్సిన్స్ భయటకు నెట్టయేబడదు. దాంతో గుండె పనితీరు మీద మరింత ఒత్తిడి పెగుతుంది. మరియు జీర్ణ సమస్యలు మరింత ఎక్కువ అవుతాయి. వెల్లకిలా పడుకోవడం వల్ల శ్వాస సంబంధిత సమస్యలు ఎదురవుతాయి.

ఇది ఆస్తామా మరియు నిద్రలేమి వారికి చాలా ప్రమాధకరమైనది. అధిక నిద్ర వల్ల కలిగే సైడ్ ఎఫెక్ట్స్.! నివారణ ఎలా? కాబట్టి, ఎడమవైపు తిరిగి నిద్రించడం చాలా ముఖ్యం. అలాగే మన శరీరానికి కూడా ట్రైన్ ఇవ్వాలి. మరి ఎడమవైపు తిరిగి పడుకోవడం వల్ల ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలేంటో ఒకసారి క్రింది స్లైడ్ ద్వారా తెలుసుకుందాం...

**తీవ్ర ఆరోగ్య ప్రమాదాలను నివారించుకోవచ్చు:** ఎడమ వైపు తిరిగి పడుకోవడం వల్ల శరీరంలో టాక్సిన్స్ ను తొలగించడానికి సులభం అవుతుంది. దాంతో అన్ని రకాల ప్రమాధకర జబ్బును నివారించుకోవచ్చు. ఎడమవైపు తిరిగిపడుకోవడం వల్ల శోషరసాలు ఎక్కువగా విడుదలయ్యి శరీరంలో టాక్సిన్స్ ను తొలగించడానికి సహాయపడుతాయి.



**లివర్ మరియు కిడ్నీల పనితీరు మెరుగ్గా ఉంటుంది:** మన నిద్రించే సమయంలో కూడా కాలేయం మరియు కిడ్నీలు మరింత మెరుగ్గా పనిచేయడానికి, శరీరంలో వేస్ట్ ప్రొడక్ట్స నుమరియు టాక్సిన్స్ ను తొలగించడానికి ఈ నిద్రాభంగిమ సహాయపడుతుంది.

శరీరంలోని అవయా వాల నుండి వేస్ట్ ను ఎడమవైపు చాలా ఎఫెక్టివ్ గా గ్రహిస్తుంది. దాంతో శరీరం శుభ్ర పడుతుంది.

**జీర్ణక్రియ మెరుగుపడుతుంది:** ఎడమవైపు తిరిగి పడుకోవడం వల్ల పొట్ట మరియు ప్రాక్రియాటిక్స్ నేచురల్ గా హ్యాంగ్ అవుతాయి. ఇది తిన్న ఆహారం మరింత ఎఫెక్టివ్ గా జీర్ణం అవ్వడానికి సహాయపడుతుంది.

**సున్నితమైన బౌల్ మూమెంట్:** ఎడమవైపు నిద్రలో ఉన్నప్పుడు, చిన్న ప్రేగుల నుండి పెద్దప్రేవుల్లోకి గ్రావిటి ద్వారా నెట్టడానికి సహాయపడుతుంది. ఇది పొట్టలోని వ్యర్థాలను ఉదయం చాలా మృదువుగా తొలగింపుకు సహా యపడుతుంది.

**హార్ట్ ఫంక్షన్ మెరుగుపరుస్తుంది:** ఎడమ వైపు నిద్రించడం వల్ల గురుత్వాకర్షణ సహాయంతో శరీరభాగాల న్నింటికి రక్తసరఫరా జరిగి, గుండె మీద పనిభారం తగ్గిస్తుంది.

**ఉదయం అలసటను తగ్గిస్తుంది:** ఎడమవైపు తిరిగి పడుకోవడం వల్ల లివర్ మరియు గాల్ బ్లాడర్ ఫ్రీగా హ్యాంగ్ అయ్యి పిత్యరసాలు వేస్ట్ కాకుండా, స్వేచ్ఛగా ఉత్పత్తి అయ్యేందుకు సహాయపడు తాయి. తీసుకొన్న ఆహారం చాలా సున్నితంగా జీర్ణం అవ్వడానికి సహాయపడుతుంది.

**ఫ్యాట్స్ కరింగించి, ఫ్యాటీ లివర్ ను నివారిస్తుంది:** కాలేయం మరియు పిత్తాశయం నుండి స్రవించి పిత్త రసాలు తరళీకరణ ప్రక్రియ ద్వారా కొవ్వులు జీర్ణం అవుతాయిని మనందరికీ తెలిసిన విషయమే. అయితే ఎడమవైపు నిద్ర మరింత పైత్య స్రావంకు సహాయపడు తుంది కొవ్వులు జీర్ణమవ్వడానికి సహాయపడుతుంది. దాంతో అదనపు కొవ్వులు కాలేయంలో పేరుకోకుండా నిరోధిస్తుంది.

# అభివృద్ధి, సంక్షేమం రెండింటికి ప్రాధాన్యం

## అవినీతికి తావులేని విధంగా వైద్య సేవలు

## పాత్రికేయులతో జిల్లా ఇంఛార్జ్ మంత్రి విడదల రజని



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : ప్రభుత్వం అర్హులందరికి సంక్షేమ పథకాల ను అందిస్తున్నదని, విద్య, వైద్య ఆరోగ్యం, పేదలందరికీ ఇళ్లు తదితర పథకాలను సంతృప్తి స్థాయి వరకూ అమలు ఛేయడం జరుగుతుందని జిల్లా ఇంచార్జ్ మంత్రి విడదల రజని తెలిపారు. అదే విధంగా అభివృద్ధి పథకాలను ముందుకు తీసుకువెళ్ళడానికి కట్టుబడి ఉంటామని, అభివృద్ధి, సంక్షేమం రెండిటికీ సమాన ప్రాధాన్యతనివ్వడం జరుగుతోందని తెలిపారు. కలెక్టర్ కార్యాలయం లో శనివారం జిల్లా సమీక్షా సమావేశం మంత్రి అధ్యక్షతన జరిగింది. సమావేశం అనంతరం మంత్రి మీడియా తో మాట్లాడారు. గత డి .ఆర్.సి సమావేశం లో 41 అంశాల పై చర్చించగా 21 అంశాలకు సంతృప్తి కరమైన పరిష్కారాలను అందించడం జరిగిందని తెలిపారు. నూతన జిల్లా ల ఏర్పాటు తర్వాత 2వ డి.ఆర్.సి నేడు జరిగిందని, వి.ఎం.ఆర్.డి.ఏ , జగనన్న లే అవుట్ లు, ప్రధాన్యతా భవనాల పురోగతి పై ముఖ్యాంగా చర్చ జరిగిందని వివరించారు. ఆంధ్ర ప్రదేశ్ చరిత్ర లోనే ఎన్నడూ లేని విధంగా వైద్య రంగం లో మార్పులను తెచ్చామని , భారీ సంఖ్య లో వైద్యులను నియమించడమే కాకుండా మౌలిక వసతుల కల్పనకు ఎంతో కృషి చేయడం జరిగిందని అన్నారు. కె.జి.హెచ్ వద్ద రోగుల తో వచ్చే సహాయకుల కోసం జిల్లా కలెక్టర్ మల్లిఖార్జున చొరవ తో సి.ఎస్.ఆర్ నిధులతో షెడ్, లైటింగ్, తాగు నీరు తదితర సౌకర్యాలను కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. ఆసుపత్రుల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేని విధంగా సేవలను అందించడం జరుగుతుందని, ఎక్కడైనా ఎలాంటి అలసత్వం ఉన్నా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ మల్లిఖార్జున మాట్లాడుతూ డి.ఆర్.సి లో ప్రజా ప్రతినిధులు లేవనెత్తిన అంశాల పై సానుకూల సమాధానాలను ఇవ్వడం జరిగిందని, అన్ని అంశాలను పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.

# గీతం వర్శిటీ కి "గ్రీన్ చాంపియన్ అవార్డు"




సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) : హరిత నిర్మాణా లను ప్రోత్సహించే విధంగా ఆర్కిటెక్చర్ నిపుణులను దేశానికి అందిస్తున్నందుకు గాను గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ను జాతీయస్థాంలో గుర్తిస్తూ ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ (ఐ.జి.బి.సి) గ్రీన్ బిల్డింగ్ ఛాంపియన్ అవార్డును ప్రకటించింది.

ఈమేరకు హైదరాబాద్ లో ప్రస్తుతం జరుగుతున్న ఐ.జి.బి.సి. 20వ గ్రీన్ బిల్డింగ్ కాంగ్రెస్ లో శనివారం గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ డైరక్టర్ ప్రొఫెసర్ కె.మ్మెహన్ కు నిర్వాహకులు ఈ అవార్డును అందజేశారు. గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ద్వారా మాస్టర్ ఆఫ్ ఆర్కిటెక్చర్ (ఎమ్.ఆర్క్ )లో గ్రీన్ బిల్ట్ ఎన్విరాన్ మెంట్ పై ప్రత్యేక కోర్సు నిర్వహణతో పాటు 40 మంది కి పైగా ఐజిబిసి గుర్తింపు గల నిపుణులను తయారు చేసినట్లు స్కూల్ డైరక్టర్ తెలిపారు.

అలాగే స్కూల్ ఆఫ్ ఆర్కి టెక్చర్ లో 28 మంది అధ్యాపకులు ఐజిబిసి అక్రిడిటెడ్ ప్రొఫెషనల్స్ గా గుర్తింపు సాధించారని వెల్లడించారు. తమ ఆర్కిటెక్చర్ స్కూల్ కు అనుబంధంగా ఐజిబిసి విద్యార్థి విభాగాన్ని నెలకొల్పి హరిత నిర్మాణాల ఆవశ్యకత పై అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

నిర్మాణ రంగంలో ముఖ్యంగా ఆకర్షణీయ నగరాల అభివృద్ధిలో ఐజిబిసి నిపుణత ఉన్నవారికే ప్రాధాన్యత ఉంటుం దన్నారు.

గీతం స్కూల్ ఆఫ్ ఆర్కి టెక్చర్ కృషికి గుర్తింపుగా ఈ జాతీయ అవార్డు లభించిందన్నారు. కాగా జాతీయ స్థాంలో అవార్డు లభించడం పట్ల గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్ధవట్టం, అకడమిక్ ప్రొ వైస్ ఛాన్సలర్ జయశంకర్ వారియర్ అభినందనలు తెలిపారు.

# అణగారిన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



ఆమదాలవలస : రాష్ట్రంలో అణగారిన వర్గాల సంక్షేమమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్కారు అంతిమ ధ్యేయమని శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు.శనివారం మున్సిపాలిటీ పరిధిలో 23 వార్డుల యందు గల 125 మంది లబ్ధిదారులకు నివాస సముదాయ పట్టాలు మున్సిపల్ కార్యాలయంలో అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి గూడు ఉండాలనేది సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యమన్నారు. గ్రామాల్లో సర్కారు స్థలాలు గుర్తించి గృహ నిర్మాణానికి అనుగుణంగా ఇళ్ల పట్టాలు అందించేలా సీఎం చర్యలు చేపట్టారన్నారు. అందజేసిన పట్టాల్లో లబ్ధిదారులు గృహాలు నిర్మించుకోవాలని స్పీకర్ సూచించారు.మొదటి విడతలో భాగంగా ఆముదాలవలస మున్సిపాలిటీ పరిధిలో 23 వార్డులలో గల అర్హులైన 2157 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందజేయడం జరిగిందన్నారు.అర్హత ఉండి పట్టాలు దక్కనటువంటి లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం 90 రోజుల్లో గ్రామ సచివాలయాలు ద్వారా వివరాలు నమోదు చేసుకోవాలని ఉత్తర్వులు వెలువడ్డాయన్నారు. వెలువడిన ఉత్తర్వుల మేరకు మున్సిపాలిటీ పరిధిలో 125 మంది ఇళ్ల పట్టాల కు దరఖాస్తులు సమర్పించారన్నారు.

రాజకీయాలకు, పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా అర్హత ఉన్న వారందరికీ ఇళ్ల పట్టాలు మంజూరైనట్లు తెలిపారు. అట్టడుగు వర్గాల సంక్షేమమే లక్ష్యంగా అడుగులు వేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గొప్పతనాన్ని,మంచి మనసును ప్రతి ఒక్కరూ గుర్తించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్, అల్లం శెట్టి ఉమామహేశ్వరరావు, దుంపల శ్యామలరావు, పొదిలాపు తిరుపతి, బొడ్డేపల్లి రాజు, చిన్నారావ్, సాదు కామేశ్వరరావు, కోన రామకృష్ణ, సంపత్ రావు రామారావు, మామిడి రమేష్ కుమార్, పొడుగు శ్రీను, కోటేశ్వరరావు, వైఎస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు మున్సిపల్ కమిషనర్ రవి సుధాకర్, తాసిల్దార్ పద్మావతి మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 2024 లో చరిత్ర తిరగ రాస్తాం

- ఎయిర్ పోర్ట్ లో రెచ్చగొట్టింది మీ మంత్రి రోజా కాదా!
- రాష్ట్రంలో వైకాపా గుండా రాజ్యాన్ని నడిపిస్తోంది
- ఓటు ద్వారానే రాజ్యాధికారాన్ని మార్చవచ్చు
- జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి తమ్మి రెడ్డి శివశంకర్



మాధవధార(విజయభాను న్యూస్): రానున్న 2024 ఎన్నికలలో చరిత్రను తిరగరాసి జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ను ముఖ్యమంత్రిగా చేస్తామని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి తమ్మి రెడ్డి శివశంకర్ పేర్కొన్నారు ఈమేరకు మాధవధార వుడా కాలనీ సమీపంలో ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు . అధికార పార్టీ వైఎస్సార్ ప్రభుత్వం రౌడీలను గూండాలను తయారుచేసి గూండాల రాజ్యం గా తయారు చేస్తున్నారు. జనసేన నాయకులను ఇన్వెస్టిగేషన్ పేరు మీద ఎన్నో కేసులు పెట్టి ఇబ్బంది పెడుతున్నారని తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదని ఈ సందర్భంగా ఎద్దేవా చేశారు. మంత్రి రోజా విశాఖ విమానాశ్రయం వెలుపల కెళ్ళేటప్పుడు చేతి వేలును పైకిలేపి కార్యకర్తలను చెప్పడం హాస్యాస్పదం అని, ఆంధ్ర రాష్ట్రంలో ఏ రాజకీయ పార్టీ రాకుండా చూస్తున్నారని పేర్కొన్నారు .చాలా సందర్భాల్లో జనసేన పార్టీకి అన్యాయం జరిగిందని ఈ నేపథ్యంలో మీడియా ముందుకు వచ్చామన్నారు. కొన్ని మీడియా సంస్థలు అధికారపార్టీకి బొచ్చు కుక్కల్లాగా పని చేస్తున్నాయని ఆరోపించారు.

రాష్ట్రానికి ముఖ్యమంత్రి గా జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ అయితేనే రాష్ట్రానికి పట్టిన శని తగ్గుతుందని అన్నారు .డాక్టర్ బిఆర్అంబేద్కర్ అన్నమాట ప్రకారం ఓటు ద్వారానే రాజ్యాధికారాన్ని రాజ్యాంగాన్ని మార్చవచ్చున్నారు. ఆంధ్ర రాష్ట్రలో పాలన ధన రాజకీయంగా ముందుకెళు న్నారని అన్నారు.సెక్షన్ 30 మేరకు గతంలో అల్లర్లు జరిగితే ఈ సెక్షన్ను ప్రకటిస్తారని విశాఖలో గతంలో ఎప్పుడూలేని అల్లర్లు పెరగలేదని సెక్షన్30 ఎందుకు ప్రకటించారన్నారు. రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని గౌరవించవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది.రౌడీ ముక్కలను వైసిపి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని హెచ్చరించారు.ఈ దుర్మార్గపు పాలన స్వస్థ పలికే రోజు త్వరలోనే వస్తుంది అని ,సెక్షన్ 307 ఏ విధంగా పోలీసులు అమలు చేస్తరన్నారు .రానున్న భవిష్యత్ కాలంలో వైసీపీ దుర్మార్గపాలనకు ప్రజలే బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బొలిశెట్టి సత్యనారాయణ, బొడ్డెపల్లి రఘు, సంకు వెంకటేశ్వరరావు, ఉత్తరాంధ్ర రీజినల్ కో ఆర్డినేటర్ కిరణ్ ప్రసాద్, చేనేత విభాగం వైస్ చైర్మన్ ప్రియాంక బరాట, గడసల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంఘం జాతీయ యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ గా కొండా రాజీవ్ గాంధీ



విశాఖపట్నం (విజయభాను న్యూస్): బీసీ సంఘం జాతీయ అధ్యక్షడు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన యువనేత కొండా రాజీవ్ గాంధీ నీ బీసీ సంఘం జాతీయ యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియ మించారని ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంఘం అధ్యక్షుడు మారేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

కొండా రాజీవ్ గాంధీ ప్రస్తుతం వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు గ్రేటర్ విశాఖ యువజన అధ్యక్షుడుగా తన విధులు నిర్వహిస్తున్నారు. రాజకీయ పరంగానే కాకుండా బీసీల అభ్యున్నతికి కోసం కూడా కొండా రాజీవ్ గాంధీ అనేక కార్యక్రమాలు చేశారు. తనకు ఈ అవకాశం కల్పించిన ఆర్ కృష్ణయ్య కి కొండా రాజీవ్ గాంధీ ధన్యవాదాలు తెలియజేశారు.

# పోలీసుల తీరుపై కోర్టులోనే తేల్చుకుంటాం..

## పాదయాత్రకు తాత్కాలిక బ్రేక్

రామచంద్రాపురం, (విజయభాను న్యూస్) : అమరావతి రైతులు కీలక నిర్ణయం తీసుకున్నారు. పోలీసుల తీరుకు నిరసనగా మహాపాదయాత్రను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. ఈ విషయాన్ని కోర్టులోనే తేల్చుకొని పాదయాత్రను తిరిగి ప్రారంభిస్తామని రైతులు వెల్లడించారు. కోర్టుకు సెలవులు ఉన్నందున పాదయాత్రకు నాలుగు రోజులు తాత్కాలిక విరామమేనని ఐకాస పేర్కొంది. అమరావతి రైతులు తలపెట్టిన పాదయాత్ర 41వ రోజుకు చేరుకుంది. నేడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రామంచంద్రాపురం బైపాస్ రోడ్డు నుంచి పాదయాత్ర ప్రారంభం కావాల్సి ఉంది.

అయితే రైతులు బస చేస్తున్న ఫంక్షన్ హాల్‌ను ఈ ఉదయాన్నే పోలీసులు పెద్ద సంఖ్యలో చుట్టుముట్టారు. రైతులను కలిసి మద్దతు తెలిపేందుకు బయటనుంచి వచ్చే వారిని సైతం అనుమతించలేదు. సంఘీభావం తెలిపేందుకు వస్తున్నవారిని ఎక్కడికక్కడ పోలీసులు అడ్డుకుంటున్నారు. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులకు అనుగుణంగా పాదయాత్రలో పాల్గొనే 600 మంది గుర్తింపు కార్డులు చూపించాలని.. అనుమతి ఉన్న వాహనాలు కాకుండా మిగతావి అంగీకరించబోమని పోలీసులు తేల్చి చెప్పారు. దీంతో రైతులు, పోలీసులకు స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది.

ఈ నేపథ్యంలోనే ఐకాస నేతలు సమావేశం ఏర్పాటు చేసి పోలీసుల తీరుకు నిరసనగా పాదయాత్రను తాత్కాలికంగా నిలుపుదల చేస్తున్నట్లు ప్రకటించారు.

"పోలీసులు మాహిళలను తీవ్రంగా గాయపరిచారు. మహిళల భద్రత పట్ల తీవ్ర ఆందోళన చెందుతున్నాం. రైతులను ఇబ్బంది పెట్టే విధంగా పోలీసు, ప్రభుత్వ చర్యలు ఉన్నాయి. పాదయాత్రకు తాత్కాలిక విరామం మాత్రమే ప్రకటించాం. తదుపరి కార్యాచరణ చర్చించి ప్రకటిస్తాం. ఎదురౌతున్న అడ్డంకులన్నింటినీ న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్తాం. మహిళలపై జరుగుతున్న దాడులకు నిరసనగానే తాత్కాలిక విరామం ప్రకటించాం. కోర్టు మార్గదర్శకాలతో అరసవల్లి వరకు పాదయాత్రను కొనసాగిస్తాం" ఐకాస నేతలు స్పష్టం చేశారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com